# తెలుగురాష్ట్రం

APTEL/2016/66202

తెలుగు దినపత్రిక

అమలాపురం | సంపుటి : 10 సంచిక : 72 | ఎడిటర్ : ఎ. రాజశేఖర్ | శనివారం 03 మే 2025 | పేజీలు 8 వెల : 5/-

published : Amalapuram Vol:10 Issue : 72 03-05-2025 Editor : A.RAJASEKHAR Pages : 8 Rs: 5/-




కమ్ముకున్న యుద్ధ మేఘాలు..

3 లో..





# వికసిత్ భారత్ గ్రోత్ ఇంజిన్‌గా అమరావతిని మార్చాలి

- ఏపీ ప్రగతికి, వికసిత్ భారత్‌కు అమరావతి చిహ్నం
- రూ.49 వేల కోట్ల విలువైన ప్రాజెక్ట్ లకు మోదీ శ్రీకారం
- అమరావతి మోదీ సభకు తరలివచ్చిన ప్రముఖులు
- అమరావతిలో మహోత్సవ వాతావరణం
- ప్రధాని పర్యటనకు ఘన స్వాగతం
- పవన్ కు మోడీ చాక్లెట్ గిఫ్ట్



అమరావతి మే 02 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఆంధ్రప్రదేశ్‌ను అధునాతనప్రదేశ్‌గా మార్చే శక్తి అమరావతికి ఉంది అని, అమరావతిని వికసిత్ భారత్ గ్రోత్ ఇంజిన్‌గా మార్చాలి అని ప్రధానమంత్రి మోడి అన్నారు. రాజధాని అమరావతి పున: నిర్మాణ పనులను ప్రధాని మోడి ప్రారంభించారు. శుక్రవారం మధ్యాహ్నం అమరావతి పున: ప్రారంభోత్సవానికి ప్రధానమంత్రి మోడి విచ్చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు, పలువురు మంత్రుల ప్రసంగాల అనంతరం ౫% ప్రధాని వర్చువల్ గా పలు ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం ప్రసంగిస్తూ ..

" దుర్గాభవానీ కొలువైన పుణ్యభూమిలో మిమ్మల్ని కలవడం ఆనందంగా ఉంది. ఇవి కేవలం శంకుస్థాపనలు కాదు.. ఎపి ప్రగతికి, వికసిత్ భారత్‌కు నిదర్శనం. అమరావతి స్వప్నం సాకారం అవుతున్నట్లు కనిపిస్తోంది. స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణానికి ఇది శుభ సంకేతం. అమరావతి ఒక నగరం కాదు.. అమరావతి ఒక శక్తి. ఒక అమరావతి.. కొత్త ఆంధ్రప్రదేశ్. ఇప్పుడు నేను పుణ్యభూమి అమరావతిపై నిలబడి ఉన్నా. చంద్రబాబు - నా టెక్నాలజీ వాడకం గురించి చెప్పారు.. కానీ.. ఆంధ్రప్రదేశ్‌ను అధునాతనప్రదేశ్‌గా మార్చే శక్తి అమరావతికి ఉంది. నేను గుజరాత్ సిఎంగా ఉన్నప్పుడు ఎపి సిఎంగా చంద్రబాబు టెక్నాలజీ వాడకాన్ని గమనించాను. ఎఐ, టెక్నాలజీ, గ్రీన్ ఎనర్జీ, విద్యా రంగాల్లో అమరావతి ముందు ఉంటుంది. 10 ఏళ్లలో కేంద్ర ప్రభుత్వం అమరావతికి అన్ని విధాలుగా మద్దతుగా నిలిచింది. రికార్డు స్పీడులో పనులు పూర్తి చేయడానికి కేంద్రం సహకరిస్తుంది. ఎపిలో అవసరమైన నిర్మాణాలకు ప్రాధాన్యతనిస్తుంది. ఎపిలోని ప్రతి ఒక్కరి కలలను అమరావతి సాకారం చేస్తుంది. అమరావతికి ఉన్న ఆటంకాలు తొలగిపోయి.. ఇప్పుడు పనులు వేగంగా జరుగుతున్నాయి. గత పదేళ్లలో భారతదేశం అభివృద్ధి చెందుతున్న దేశాల్లో ఒకటిగా నిలిచింది. ఎపిలో కనెక్టవిటీకి ఒక కొత్త అధ్యాయం మొదలవ్వబోతోంది. తక్కువ సమయంలో తమ పంటను తీసుకెళ్లడమనేది పర్యాటకం, తీర్థయాత్ర, తదితర రంగాలకు కూడా ఉపయోగపడుతుంది. హైవేల నిర్మాణం వల్ల టూరిజం అభివృద్ధి చెందుతుంది." " అమరావతిని వికసిత్ భారత్ గ్రోత్ ఇంజిన్‌గా మార్చాలి. అమృత్ భారత్ కింద చాలా రైల్వే స్టేషన్లను ఆధునీకరించాం.


సాగునీరుకు ఇబ్బంది

- తరువాయి 2లో..





## టెక్ దిగ్గజాలతో చంద్రబాబు కీలక ఒప్పందం





అమరావతి మే 02 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. భవిష్యత్తు టెక్నాలజీలకు అత్యాధునికంగా నిలవనున్న "క్వాంటం వ్యాలీ" స్థాపన దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలకమైన ఒప్పందాలను కుదుర్చుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో జరిగిన ఈ చారిత్రక ప్రక్రియలో ఐబీఎం (IBM), టీసీఎస్ (TCS), ఎల్ అండ్ టి (L&T) వంటి దేశీయ, టెక్ దిగ్గజాలు భాగస్వాములయ్యాయి.

**ఉండవల్లిలో అవగాహన ఒప్పందాలు**

ఈ అవగాహన ఒప్పందాలపై సంతకాలు ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసంలోఈ సమావేశాలు జరిగాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయా సంస్థల ప్రతినిధులు ఈ ఒప్పందాలకు హాజరయ్యారు. ఈ ఒప్పందాలు కేవలం అభివృద్ధికి మార్గదర్శకాలు కాక, భారతదేశాన్ని గ్లోబల్ క్వాంటం మ్యాప్‌పై నిలబెట్టే శక్తివంతమైన అడుగులుగా నిలుస్తాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ భాగస్వామ్యంలో భాగంగా ఐబీఎం, అత్యాధునిక 156-క్యూబిట్ సామర్థ్యం గల 'క్వాంటం సిస్టం 2' ను అమరావతిలో నెలకొల్పనుంది. ఇది 2026 జనవరి 1 నాటికి కార్యరూపంలోకి వస్తుందని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ వ్యవస్థకు హెరాన్ ప్రాసెసర్ అనే అత్యాధునిక చిప్ ఆధారంగా ఉంటుంది.

- తరువాయి 2లో..

## మూడేళ్లల్లో రాజధానిని.. పూర్తి చేస్తాం..

- అమరావతి చరిత్రలో మోదీ ఉంటారు
- వరల్డ్? క్లాస్? రాజధానిగా తీర్చిదిద్దుతాం
- మూడేండ్ల తర్వాత మళ్లీ మోదీతోనే ప్రారంభం
- పునఃప్రారంభ సభలో సీఎం చంద్రబాబు



అమరావతి మే 02 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఈరోజు శాశ్వతంగా నిలిచిపోతుందని సీఎం చంద్రబాబు అన్నారు. అమరావతి రాజధాని నిర్మాణ పనుల పునఃప్రారంభోత్సవ సభలో కీలక వ్యాఖ్యలు చేశారు. గతంలో ప్రధాని మోదీ చేతుల మీదుగా అమరావతి పనులకు శంకుస్థాపన జరిగిందని, దురదృష్టవశాత్తు ఐదేళ్లుగా ఈ పనులు నిలిచిపోయాయని గుర్తుచేశారు. ఇప్పుడు మళ్లీ ప్రధాని మోదీ చేతుల

- తరువాయి 2లో..

## ఉగ్రవాదాన్ని ఉపేక్షించం

### అమరావతి సభలో ఉప ముఖ్యమంత్రి పవన్

అమరావతి మే 02 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



వెలగపూడి - దేశంలో ఉగ్రవాదాన్ని ఉపక్షించేది లేదని, ప్రధాని మోదీకి తామంతా అండగా ఉంటామని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. శుక్రవారం సాయంత్రం అమరావతి పునఃప్రారంభోత్సవం సందర్భంగా ప్రసంగిస్తూ.. పాక్ ఉగ్రవాదంపై మండిపడ్డారు. అమరావతే రాజధానిగా ఉంటుందని ఆనాడే మాట ఇచ్చాం. ఇచ్చిన మాటకు కట్టుబడి మళ్లీ ప్రధాని మోదీతో..

- తరువాయి 3లో..

### వంద పాకిస్థాన్‌లు వచ్చినా

## మోడీ మిసైల్ ముందు మటాష్..

### నారా లోకేష్

అమరావతి మే 02 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

వంద పాకిస్థాన్ లు వచ్చినా, దీటుగా బదులిచ్చేందుకు మన వద్ద ఒక్క మిస్సైల్ ఉంది౯% ఆ మిస్సైల్ పేరు నమో (నరేంద్ర మోదీ) అని మంత్రి లోకేశ్ అన్నారు. అమరావతి పనుల పునః ప్రారంభం సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో లోకేశ్ మాట్లాడుతూ, "వారు భారతగడ్డపై గడ్డి మొక్క కూడా పీకలేరు. సింహం ముందు ఆటలు ఆడకూడదు౯% ఆడితే ఏమవుతుంది౯% మన నమో దెబ్బకు వరల్డ్ మ్యాప్ నుంచి పాకిస్థాన్ మిస్సింగ్ కావడం ఖాయం. ఈరోజ పాక్ ఆర్మీలో పనిచేసేవారు కొందరు రాజీనామాలు చేశారు, కొందరు సెలవు పెట్టి వెళ్లిపోయారు౯% నమో కొట్టే దెబ్బకు పాకిస్థాన్ దిమ్మదిరిగిపోవడం

- తరువాయి 3లో..



## మతం మారితే ఎస్సీ హోదా రద్దు

### తేల్చి చెప్పిన హైకోర్టు

అమరావతి మే 02 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

షెడ్యూల్ కులాలకు చెందిన వారు మతం మారి కూడా తమ ఎస్సీ హెూదాను దుర్వినియోగం చేస్తున్నారన్న ఫిర్యాదుల నేపథ్యంలో ఏపీ

- తరువాయి 3లో..



జనరల్ న్యూస్
https://epaper.teluguraastram.com
తెలుగురాష్ట్రం దినపత్రిక

## సంపాదకీయం

# ఉగ్రవాదంపై పోరులో ఏకమైన దేశం

పహల్‌గామ్ ఊచకోత పట్ల భారత ప్రభుత్వం ఎంతో పరిపక్వత ప్రదర్శించింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తన సౌదీ అరేబియా పర్యటన అర్ధాంతరంగా ముగించుకున్నారు. తక్షణం కశ్మీర్ వెళ్లి పరిస్థితి ఏమిటో స్వయంగా తెలుసుకోవాలని హోంమంత్రిని ఆదేశించారు. ఉగ్రవాదులను పెంచి పోషిస్తున్న పాకిస్తాన్‌పై అప్పటికప్పుడు ఏయే చర్యలు చేపట్టాలో గుర్తించారు. వీసాలు రద్దు చేశారు. అటారీ చెక్ పోస్టు మూసేశారు. పాక్ హైకమిషన్ కీలక అధికారులను దేశం నుంచి బహిష్కరించారు. సింధూ నదీ జలాల ఒప్పందాన్ని సస్పెండ్ చేశారు. ఉగ్రదాడి సూత్రధారులకు తగిన గుణపాఠం చెప్పేందుకు వ్యూహ రచనా జరుగుతోంది.

"భారత రిపబ్లిక్‌తోనే ఆటలాడతారా, మీ అంతు చూస్తాం, ఖబడ్దార్!" అంటూ ఇండియా పంపిన హెచ్చరిక ఇప్పటికే టెర్రరిస్టులకు అందేవుంటుంది. అత్యంత శక్తిమంతమైన రష్యా, అమెరికాల నుంచి, సౌదీ అరేబియా సహా మనకు విస్పష్టమైన మద్దతు లభించింది. ఇది ఈ సందేశానికి మరింత బలం చేకూర్చింది. సాధారణ పరిస్థితుల్లో ఎన్ని భేదాభిప్రాయాలున్నా, కష్టకాలంలో అన్నీ మరచి ఒక్క తాటి మీద నిలవటం భారత ప్రజల విశిష్టత. ప్రస్తుత బాధకర సమయంలోనూ కోపంతో రగిలిపోతూ అందరం ఒక్కటయ్యాం.

ఒక్కుమ్మడిగా మన ప్రభుత్వానికి సంఘీభావం ప్రకటించాం. భౌతికంగానూ బయటికొచ్చాం. మనం భాగ్యవంతులం కాకపోవచ్చు, కాని ఆపదలో అండగా నిలిచే సహజగుణ సంపన్నులం. కేంద్ర ప్రభుత్వం, జమ్ము కశ్మీర్ ప్రభుత్వం ఈ తరుణంలో ఏ చర్యలు తీసుకున్నా ఇండియా యావత్తూ వాటికి వెన్నుదన్నుగా నిలిచి ఉంటుంది. ఇండియా జాతీయ భద్రతకు పౌర సమాజం ఎప్పుడూ చేయూత ఇస్తుంది. ఇది కాలపరీక్షలో నిగ్గుదేలిన వాస్తవం.

**యుద్ధం వస్తే సిద్ధమే!**

రెండు దేశాల నడుమ యుద్ధం వస్తుందా? పహల్‌గామ్‌లో పాక్ అంతటి దుస్సాహసానికి పాల్పడితే మనం చేతులు ముడుచుకుని కూర్చోలేం. కానీ ఇవి మాత్రమే యుద్ధానికి దారి తీసే కారణాలు కావు. పాకిస్తాన్ మనకు వ్యతిరేకంగా అల్లుతున్న కథనాలు కూడా ఇందుకు పురిగొల్పుతున్నాయి. పహల్‌గామ్‌లో ఉగ్రదాడి పట్ల ప్రపంచవ్యాప్తంగా వ్యతిరేకత పెల్లుబికిన తర్వాత పాకిస్తాన్ తన ఆత్మరక్షణ కోసం ఎంతటి దుందుడుకు విమర్శలకూ వెనుకాడటం లేదు. ఇండియా సైనికపరంగా ఎలాంటి చర్య తీసుకున్నా, యుద్ధానికి 'మ్యాచ్' అయ్యే ప్రతిచర్యలు ఎదురవుతాయి. పరిస్థితి అంతదాకా వస్తే, "అయితే సరే, అయితే సరే. మేం కూడా ఆ 'మ్యాచ్'ను ఎదుర్కుంటాం. ఘోర కృత్యాలకు తెగబడుతున్న ఉగ్రవాదాన్ని మా దేశంలో ఎట్టి పరిస్థితిల్లోనూ అనుమతించం" అని మనం చెప్పి తీరాలి. ఈ సన్నద్ధతలో మనం గుర్తు పెట్టుకోవలసిన అంశం: యుద్ధానికి సిద్ధంగా ఉండటం వేరు, యుద్ధం కోసం ఉవ్విళ్లూరడం వేరు. యుద్ధం తాలూకు నిర్బంధాలు, ఫలితాలు ఎప్పుడూ బాధాకరంగానే ఉంటాయి. అదీ అణ్వస్త్ర దేశాల మధ్య యుద్ధం అంటే, దాని పరిణామాలు ప్రళయ సమానంగా ఉండగలవు. అణ్వస్త్రాలపై ఇండియా విధానాలు వివేకంతో కూడుకుని ఉంటాయి. అణ్వస్త్ర నిగ్రహం మన విధానం. పాకిస్తాన్ ఇదే బాటలో పయనిస్తోందా? అది అణ్వస్త్రం సమకూర్చుకున్న చరిత్రే దాని ఉద్దేశాలను వెల్లడిస్తుంది.

**'ఒక్క దేశం'గా నిలబడదాం!**

ఇండియా తన సైనిక వ్యూహాలను విజ్ఞతతో బేరీజు వేసుకుని ఏది సరైన మార్గమో నిర్ణయించుకోగలదు. మనం ప్రభుత్వాన్ని సంపూర్ణంగా, బేషరతుగా విశ్వాసంలోకి తీసుకోవాలి. ఇక, దేశంలో మతపరమైన విద్వేషాలు రెచ్చగొట్టేవారు కొందరు ఉంటారు. వారికి అవకాశం ఇవ్వకుండా ప్రభుత్వానికి మనం సహకరించాలి.

ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న వారికి మనం ఇలా చెప్పాలి: "ద్విజాతి సిద్ధాంతం ప్రతిపాదించి మీరు వేరే దేశాన్ని సాధించుకున్నారు. మతాల మధ్య విద్వేషాన్ని రెచ్చగొట్టి మా 'వన్ నేషన్'ను విభజించాలని చేసే ప్రయత్నాలు మేం సహించేది లేదు. హిందువులు, ముస్లిములు, సిక్కులు... వీరందరికీ మా 'వన్ నేషన్' మాతృభూమి. 'ఇండియా దటీజ్ భారత్' విలువలకు నిలయం. మీ క్రూరాతి క్రూరమైన వక్రబుద్ధికి ఇవి అర్థం కావు."

1948 జనవరి 30న 'తీస్ జనవరి మార్గ్'లో మంచు కప్పిన గడ్డి మీద రక్తం చిందినట్లే, ఈ ఏప్రిల్ 22న పహల్‌గామ్ అందమైన కొండ లోయల మీద చిందిన రక్తం... మానవత్వం మీద బుల్లెట్ల దౌష్ట్యానికి నిదర్శనం. అయినప్పటికీ మానవత్వం మీద మన విశ్వాసాన్ని అది చాటి చెబుతోంది.

మత విద్వేషాలను రెచ్చగొట్టడం ద్వారా తీసుకురావాలని చూస్తున్న 'ఉగ్రవాదపు రెండో దశ'ను నిరోధించి, మన మన మధ్య ఒక్క నెత్తుటి బొట్టు చిందనీయకుండా సాయుధ బలగాలకు పౌరదళాలుగా మన సమైక్య సంఘీభావం ప్రకటించాలి. టెర్రరిస్టులకు, టెర్రరిజానికి పురిటిగడ్డ అయిన పాకిస్తాన్‌లోనూ హింసాద్వేషాలను వ్యతిరేకించే విజ్ఞులు ఉన్నారు.

పహల్‌గామ్ ఘటన పట్ల కలత చెందినవారు, మేధావులు అక్కడ కొద్దిమంది కాదు... ఎక్కువగానే ఉంటారు. వారెవరో మనకు తెలియాల్సినంతగా తెలియడం లేదు. అలాంటివారు ఈ సమయంలో మతతత్వ గుంపులను, వ్యక్తులను గట్టిగా వ్యతిరేకిస్తారని ఆశిద్దాం.

గొప్ప భారతీయుడైన లాల్ బహదూర్ శాస్త్రి ఇచ్చిన పిలుపును గుర్తు చేసుకుంటూ, భారత దేశం ఈ సవాలును విజయవంతంగా తిప్పికొట్టాలని ఆశిద్దాం. ఆయన ఇచ్చిన 'జై జవాన్, జై కిసాన్' నినాదానికి 'జై ఇన్సాన్' (ఇన్సాన్ అంటే మానవ్) కూడా చేర్చుదాం. మన మతం మానవత్వం అనీ, దుష్టత్వం కాదనీ పహల్‌గామ్ సాయుధ దుండగులకు చెప్పి తీరాలి. "ఖబడ్దార్, ఇండియాతో, ఇండియా మానవత్వంతో ఆటలొద్దు" అని మరోసారి చెబుదాం!

# వికసిత్ భారత్ గ్రోత్ ఇంజన్‌గా అమరావతిని మార్చాలి






లేకుండా నదుల అనుసంధానం చేస్తున్నాం. మౌలిక సదుపాయాల కల్పన వల్ల ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. పోలవరం ప్రాజెక్టు త్వరగా పూర్తి అయ్యేందుకు సహకరిస్తాం. పోలవరాన్ని వేగంగా పూర్తి చేయడానికి సహకారమందిస్తాం. శ్రీహరికోట నుండి జరిగే ప్రయోగాలు, దేశం మొత్తాన్ని గర్వపడేలా చేస్తున్నాయి. రోడ్ల నిర్మాణం వల్ల రైతులు, ఉద్యోగులు, సామాన్యులకు ప్రయోజనం. రైతులకు ఎలాంటి సమస్య ఉండకూడదనేది మా లక్ష్యం. 2009-14 వరకు ఉమ్మడి ఎపికి రూ.900 కోట్ల కంటే తక్కువ బడ్జెట్ ఉండేది. ఇప్పుడు ఒక్క ఎపి రైల్వే బడ్జెట్ రూ.9 వేల కోట్లపైనే ఉంది. విశాఖలో ఏక్తామాల్%ౌ% హస్తకళల నిపుణులకు చేయూతనిస్తుంది. చంద్రబాబు ఆహ్వానం మేరకు నేను యోగా దినోత్సవం రోజున ఎపిలో పర్యటిస్తాను." అని ప్రధానమంత్రి మోడి ప్రసంగించారు.

**ఏపీ ప్రగతికి, వికసిత్ భారత్‌కు అమరావతి చిహ్నం**

అమరావతి ఒక నగరం కాదు.. ఒక శక్తి అని అన్నారు అమరావతి స్వప్నం సాకారమవుతున్నట్లు కనిపిస్తోందన్నారు. చారిత్రక పరంపర, ప్రగతి రెండూ కలిపి పయనిస్తున్నట్లు ఉందన్నారు.. ఒక కొత్త అమరావతి, కొత్త ఆంధ్రప్రదేశ్ ను చూడబోతున్నామని మోదీ పేర్కొన్నారు. దుర్గాభవానీ కొలువైన ఈ భూమిలో మిమ్మల్ని కలవడం ఆనందంగా ఉందని అంటూ బౌద్ధ వారసత్వం, ప్రగతి కలగలిపిన ప్రాంతం ఇదని ప్రశంసించారు. ఇప్పుడు తాను ఈ పుణ్యభూమిపై నిలబడి ఉన్నారనని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌ను అధునాతన ప్రదేశ్‌గా మార్చే శక్తి అమరావతికి ఉందన్నారు. ఇవి శంకుస్థాపనలు కాదు.. ఏపీ ప్రగతికి, వికసిత్ భారత్‌కు నిదర్శనమని పేర్కొన్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణానికి ఇది శుభ సంకేతమన్నారు. రికార్డు స్పీడ్‌లో అమరావతి నిర్మాణాలు కొనసాగేందుకు కేంద్రం సహకరిస్తుందని తెలిపారు. ఎపిలోని ప్రతి ఒక్కరి కలలను అమరావతి సాకారం చేస్తుందన్నారు ప్రధాని.

**రూ.49 వేల కోట్ల విలువైన ప్రాజెక్ట్ లకు మోదీ శ్రీకారం**

అమరావతి పునః నిర్మాణంలో భాగంగా మోడీ పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనల చేశారు. అమరావతిలో చేపట్టే రూ. 49,040 కోట్ల పనులకు మోదీ లాంచనంగా శ్రీకారం చుట్టారు. శాశ్వత హైకోర్టు, సచివాలయం, అసెంబ్లీ భవనాలతో పాటు న్యాయమూర్తుల నివాస సముదాయాలు, ఎమ్మెల్యేలు, మంత్రుల గృహ సముదాయాలు, ఆలిండియా సర్వీసెస్ అధికారుల బహుళ అంతస్తుల భవన సముదాయాల నిర్మాణాలకు ప్రధాని శంకుస్థాపన చేశారు

**డీఆడ్?డీవో పరిశోధనా కేంద్రం..**

కాగా ఇదే వేదిక నుంచి ఎపి లో చేపట్టనున్న పలు ప్రాజెక్ట్ లను వర్చువల్ ద్వారా ప్రారంభోత్సవాలు చేవారు మోదీ.. . భారత రక్షణ రంగ పరిశోధనా సంస్థ (డీఆర్‌డీవో), డీపీఐఐటీ, ఎన్‌హెచ్‌ఏఐ, రైల్వే శాఖలకు సంబంధించిన ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. వీటి నిర్మాణానికి రూ.57,962 కోట్లు ఖర్చు చేయనున్నారు. నాగాయలంకలోని గుల్లలమోద దగ్గర ?1,500 కోట్లతో మిస్సైల్ టెస్ట్ రేంజ్ సెంటర్ నిర్మాణానికి వర్చువల్‌గా ప్రధాని భూమి పూజ చేశారు.

**రైల్వే లైన్లకు ప్రారంభోత్సవం..**

విశాఖలో కేంద్ర ప్రభుత్వం నిర్మించే యూనిటీ మాల్‌కు కూడా శంకుస్థాపన చేశారు మోడీ. అలాగే, రూ. 293 కోట్ల వ్యయంతో గుంతకల్లు వెస్ట్ నుంచి మల్లప్పగేటు వరకు చేపట్టిన రైల్వే ప్రాజెక్టుకు, రూ3,176 కోట్లతో నేషనల్ హైవే ప్రాజెక్టులకు ఆయన శ్రీకారం చుట్టారు. రూ. 3,680 కోట్ల విలువైన పలు నేషనల్ హైవే పనులను ప్రారంభించారు. రూ. 254 కోట్లతో పూర్తిచేసిన ఖాజీపేట-విజయవాడ 3వ లైన్‌ను, గుంటూరు-గుంతకల్లు డబ్లింగ్ ప్రాజెక్టులో బుగ్గనపల్లి, పాణ్యం రైల్వేలైన్లకు కూడా మోదీ జాతికి అంకితం చేశారు.

**10 నెలల్లో ఎన్డీఏ ప్రభుత్వం చేసిన కేటాయింపులు: %-**

రాజధాని అమరావతి నిర్మాణం కోసం ?15000 కోట్లు
HUDCO ద్వారా అమరావతి నిర్మాణానికి ?11000 కోట్లు
పోలవరం ప్రాజెక్టుకు కొత్తగా ?12,157 కోట్లు
పేదలకు అందించే టిడ్కో(%ు×ణజఉ%) గృహాల నిర్మాణానికి ?4400 కోట్లు
రాష్ట్రంలో రైల్వే రంగ అభివృద్ధి కోసం ?73,743 కోట్లు
తిరుపతి జిల్లా కృష్ణపట్నంలో ?2139 కోట్లతో %ఖ=×ూ% సిటీ
అనకాపల్లి జిల్లా పూడిమడకలో ?1,85,000 కోట్లతో %చీ+జుూ% గ్రీన్ హైడ్రోజన్ కేంద్రం
అమరావతికి ?2,245 కోట్లతో నూతన రైల్వే లైన్ మంజూరు
స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణ కొరకు ?11, 440 కోట్లు
విశాఖ జిల్లా నక్కపల్లిలో ?1877కోట్లతో బల్క్ డ్రగ్ పార్క్
CRIF పథకం క్రింద 200.06 కి.మీ 13 రాష్ట్ర రహదారుల అభివృద్ధికి ?400 కోట్లు
రణస్థలం 6-లేన్ ఎలివేటెడ్ కారిడార్ అభివృద్ధికి ?252.42 కోట్లు
గుంటూరు %-% నల్లపాడు %=ఉదీ% నిర్మాణానికి ?198 కోట్లు
పెట్రోలియం యూనివర్శిటీ ఏర్పాటు కోసం ?168 కోట్లు

**చంద్రబాబుని చూసి నేర్చుకున్నా..**

నేను గుజరాత్ సీఎంగా ఉండగా, నాడు చంద్రబాబు ఆంధ్రప్రదేశ్ సీఎంగా ఉన్నారు. టెక్నాలజీ, ఐటీ విషయంలో నాడు చంద్రబాబు రు చూపించిన చొరవ దగ్గరుండి తెలుసుకునే వాడిని. అప్పుడు తెలుసుకున్న విషయాలు ఈ రోజు మీ ముందు నేను చేయగలుగుతున్నాను అని మోడీ ప్రస్తావించారు. నా అనుభవంతో చెప్తున్నా, ఈ దేశంలో పెద్ద పెద్ద ప్రాజెక్ట్ లు చేయలన్నా, వేగంగా చేయలన్నా, క్వాలిటీతో చేయలన్నా చంద్రబాబుని మించి వారు లేరని ప్రశంసించారు మోదీ..

**అమరావతి మోదీ సభకు తరలివచ్చిన ప్రముఖులు**

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో పునఃనిర్మాణం తిరిగి ప్రారంభం కానుండటంతో ప్రజల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. గత కొన్ని సంవత్సరాలుగా ఆలస్యంగా సాగిన రాజధాని నిర్మాణం ఇప్పుడు కీలక మలుపు తిరుగుతోంది. ఈ నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్ర పర్యటనలో భాగంగా అమరావతిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నారు. అమరావతి పనుల రీ-లాంఛ్ వేడుకకు సమస్త ఏర్పాట్లు పూర్తయ్యాయి. గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్న అనంతరం, ప్రధాని మోదీ ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా అమరావతి వేదిక వద్దకు చేరుకోనున్నారు. ఈ సందర్భంగా గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మరియు పలువురు కేంద్ర మంత్రులు ప్రధానికి ఘన స్వాగతం పలకనున్నారు.

**'ఎ' ఆకారంలో శాశ్వత గుర్తుగా పైలాన్ ఆవిష్కరణ**

ఈ కార్యక్రమంలో ప్రధాని మోదీ 'ఎ' అక్షరాకారంలో ప్రత్యేకంగా నిర్మించిన 21 అడుగుల ఎత్తైన పైలాన్‌ను ఆవిష్కరించనున్నారు. ఇది అమరావతి రాజధాని పనుల పునఃప్రారంభానికి గుర్తుగా నిలవనుంది. శుద్ధ గ్రానైట్ రాళ్లతో శాశ్వతంగా నిర్మించిన ఈ పైలాన్, అమరావతి పేరులోని మొదటి అక్షరమైన '%ూ%' నుండి ప్రేరణ పొందింది. ఈ నిర్మాణం తాత్కాలికం కాదు, భవిష్యత్ తరాలకు రాజధాని ప్రయాణాన్ని గుర్తుచేసే గుర్తుగా నిలిచేలా రూపొందించారు.

**లక్ష కోట్ల రూపాయల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు**

ఈ పర్యటనలో ప్రధాని మోదీ రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ఇందులో ముఖ్యంగా కృష్ణా జిల్లాలోని నాగాయలంకలో రూ.1500 కోట్ల విలువైన మిసైల్ టెస్ట్ రేంజ్ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. ఇది దేశ రక్షణ రంగానికి ఎంతో అవసరమైన ముందడుగు. మిగతా పలు ప్రాజెక్టులు, వాటి ప్రారంభం ద్వారా రాష్ట్ర అభివృద్ధికి గట్టి బలం చేకూరనుంది. ఇదే సమయంలో, కేంద్ర ప్రభుత్వం %-% రాష్ట్ర ప్రభుత్వం కలసి పని చేస్తూ అభివృద్ధి దిశగా పయనిస్తున్న సంకేతాన్ని ఈ కార్యక్రమం ఇస్తోంది.

**వేదికపై ప్రత్యేక అతిథుల కోసం ప్రత్యేక ఆహ్వానాలు**

ప్రధాని ప్రసంగించనున్న ప్రధాన వేదికపై కేవలం 14 మంది ప్రముఖులకు మాత్రమే అనుమతి ఇవ్వబడింది. వీరిలో గవర్నర్, ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం, కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, పీయూష్ గోయల్, అశ్వినీ వైష్ణవ్, కిషన్ రెడ్డి, బండి సంజయ్ తదితరులతో పాటు సినీ నటుడు మెగాస్టార్ చిరంజీవికి ప్రత్యేక అతిథి హోదాలో ఈ అవకాశం కల్పించారు. ఇది శ్రద్ధగల అతిథులకు ఇవ్వబడిన గౌరవంగా భావించవచ్చు. ఈ కార్యక్రమానికి రాష్ట్రం నలుమూలల నుండి ప్రజలు భారీగా తరలివస్తున్నారు. ముఖ్యంగా అమరావతి పరిధిలోని గ్రామాల నుంచి రైతులు, యువత పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సభా వేదిక వద్ద ఇప్పటికే భద్రతా ఏర్పాట్లు, కూర్చొనే స్థానాలు, నీటి, ఆహార సదుపాయాలతో పాటు మెడికల్ హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేశారు. ప్రధానమంత్రి ప్రసంగం పైన ప్రజల్లో భారీ ఉత్కంఠ నెలకొంది. ఆయన ఏమి చెబుతారు, ఏ సంకేతాలు ఇస్తారు అనే అంశంపై అందరి చూపు ఉంది.

**పవన్ కు మోడీ చాక్లెట్ గిఫ్ట్**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హాజరైన అమరావతి పునర్ నిర్మాణ పనుల ప్రారంభోత్సవ సభలో ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. ముఖ్య నేతలందరూ సభా వేదికపై ఆశీనులై ఉండగా%ొ% ప్రధాని మోదీ ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ను దగ్గరకు పిలిచారు. ప్రధాని ఎందుకు పిలిచారోనని పవన్ హడావిడిగా వచ్చారు%ొ% అప్పుడు మోదీ తన వద్ద ఉన్న చాక్లెట్ ను పవన్ కు ఇవ్వడంతో వేదికపై నవ్వులు విరబూశాయి. మోదీ, చంద్రబాబు నవ్వడంతో%ొ% పవన్ కూడా చేతిలో ఉన్న చాక్లెట్ ను చూసుకుని వారితో కలిసి తాను కూడా నవ్వేశారు. దీనికి సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో సందడి చేస్తోంది.

**గన్నవరం విమానాశ్రయం వద్ద ప్రధాని మోదీకి ఘనంగా వీడ్కోలు పలికిన చంద్రబాబు, పవన్**

ప్రధాని నరేంద్ర మోదీ హాజరైన ఏపీ రాజధాని అమరావతి పునర్ నిర్మాణ పనుల ప్రారంభోత్సవ సభ గ్రాండ్ సక్సెస్ కావడంతో కూటమి నేతల్లో సంతోషం ఉప్పొంగుతోంది. కాగా, సభ ముగిసిన అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ ఢిల్లీకి ప్రయాణం అయ్యారు. అమరావతి నుంచి ప్రత్యేక హెలికాప్టర్ లో గన్నవరం ఎయిర్ పోర్టుకు చేరుకున్నారు. గన్నవరం విమానాశ్రయంలో ఆయనకు కూటమి పెద్దలు ఘనంగా వీడ్కోలు పలికారు. ప్రధాని మోదీకి వీడ్కోలు పలకడానికి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్వయంగా ఎయిర్ పోర్టుకు వచ్చారు. ప్రధానికి వీడ్కోలు పలికిన వారిలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు కూడా ఉన్నారు. మోదీకి వీడ్కోలు పలికే కార్యక్రమంలో పాల్గొనేందుకు 13 మంది రాష్ట్ర బీజేపీ నేతలకు కూడా అవకాశం లభించింది.

# టెక్ దిగ్గజాలతో చంద్రబాబు కీలక ఒప్పందం

ఇది ప్రపంచంలోనే అగ్రశ్రేణి క్వాంటం కంప్యూటింగ్ మోడల్స్‌లో ఒకటి.

**అమరావతిని క్వాంటం వ్యాలీగా తీర్చిదిద్దాలి**

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, గతంలో ఐటీ విప్లవానికి ఏపీ ఊతమిచ్చినట్లే, ఇప్పుడు క్వాంటం విప్లవానికి కూడా నాయకత్వం వహిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. "ఇది ఏపీకే కాదు, దేశానికే చారిత్రక దినం" అని ఆయన అన్నారు. భవిష్యత్ పాలనకు, ఆవిష్కరణలకు క్వాంటం కంప్యూటింగ్ పునాది అవుతుందని పేర్కొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటం టెక్నాలజీ అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. సిలికాన్ వ్యాలీ తరహాలో అమరావతిని క్వాంటం వ్యాలీగా తీర్చిదిద్దాలన్నారు. హైటెక్ సిటీని 15 నెలల్లో నిర్మించిన అనుభవంతో, దీన్ని కూడా వేగంగా పూర్తి చేస్తామని, ఎల్%డ%టీకి ఇప్పటికే స్థలం కేటాయించామని తెలిపారు. పనుల పర్యవేక్షణకు రెండు కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.

**కమిటీలు, పర్యవేక్షణ**

ఈ ప్రాజెక్ట్ వేగంగా ముందుకు సాగేందుకు రెండు కమిటీలను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయనుంది. ఒకటి నిర్మాణ పనుల పర్యవేక్షణ కమిటీ, మరొకటి శాస్త్రీయ, పరిశోధనా అంశాల సమన్వయ కమిటీ. %ాడు% నిర్మాణానికి ఇప్పటికే ప్రాథమిక నమూనాలు సమర్పించినట్లు సమాచారం. భారత్‌లో ఐబీఎం క్వాంటం సిస్టం 2ను స్థాపించడం దేశ క్వాంటం ప్రయాణంలో కీలక మలుపు అని ఐబీఎం క్వాంటం వైస్ ప్రెసిడెంట్ జే గాంబెట్టా అన్నారు. ఈ భాగస్వామ్యం క్వాంటం అల్గారిథమ్‌ల అభివృద్ధిని వేగవంతం చేస్తుందన్నారు. క్వాంటం, క్లాసికల్ వ్యవస్థల అనుసంధానంతో జీవశాస్త్రం, మెటీరియల్ సైన్స్ వంటి రంగాల్లో విప్లవాత్మక మార్పులు వస్తాయని టీసీఎస్ సీటీవో డాక్టర్ హారిక్ విన్ తెలిపారు. ఈ ప్రాజెక్టుతో పరిశోధన, అభివృద్ధికి ఊతం లభిస్తుందని టీసీఎస్ ప్రతినిధులు పేర్కొన్నారు.

# మూడేళ్లల్లో రాజధానిని.. పూర్తి చేస్తాం..

మీదుగానే ఆ పనులు పునఃప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. రాబోయే మూడేళ్లల్లో రాజధాని నిర్మాణం పూర్తవుతుందని, మళ్లీ మోదీనే వచ్చి రాజధాని ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు.

**మోదీ వెంటే ఉంటాం..**

గతంలో తాను ప్రధాని మోదీని కలిసినప్పుడు ఆయన ఎంతో ఆహ్లాదంగా ఉండేవారని, కానీ ఇటీవల కలిసినప్పుడు మాత్రం చాలా గంభీరంగా కనిపించారని ముఖ్యమంత్రి తెలిపారు. పహల్గామ్‌లో అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయారన్న బాధ ఆయనలో స్పష్టంగా కనిపించిందని అన్నారు. ఉగ్రవాదంపై పోరులో కేంద్ర ప్రభుత్వం తీసుకునే ప్రతి చర్యకు తమ ప్రభుత్వం సంపూర్ణ మద్దతు ఇస్తుందని చంద్రబాబు స్పష్టం చేశారు. "మోదీ జీ, మేమంతా మీ వెంటే ఉన్నాం. వందేమాతరం, భారత్ మాతాకీ జై" అంటూ తాము ప్రధాని వెంటే నిలుస్తామని ప్రతిజ్ఞ చేస్తున్నట్లు ప్రకటించారు. సరైన సమయంలో సరైన నేత దేశాన్ని పాలిస్తున్నారని చంద్రబాబు ప్రధాని మోదీని ఉద్దేశించి అన్నారు. ప్రపంచవ్యాప్తంగా మోదీ నాయకత్వాన్ని ఆమోదిస్తున్నారని కొనియాడారు. నరేంద్ర మోదీ ప్రధాని అయ్యేనాటికి భారత ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలో పదో స్థానంలో ఉందని, ఇప్పుడు ఐదో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని గుర్తుచేశారు. త్వరలోనే భారత ఆర్థిక వ్యవస్థ మూడో స్థానానికి చేరుకోవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. 2047 నాటికి భారత్ ప్రపంచంలోనే అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

**అభివృద్ధితోపాటు.. పేదరిక నిర్మూలన..**

ఒకవైపు అభివృద్ధి, మరోవైపు పేదరిక నిర్మూలనకు ప్రధాని మోదీ నిరంతరం కృషి చేస్తున్నారని ముఖ్యమంత్రి ప్రశంసించారు. దేశాభివృద్ధే లక్ష్యంగా ఆయన శ్రమిస్తున్నారని అన్నారు. ఇటీవల కులగణన చేయాలని మోదీ నిర్ణయం తీసుకున్నారని, ఇది కేంద్రం తీసుకున్న గొప్ప నిర్ణయమని చంద్రబాబు వ్యాఖ్యానించారు. అమరావతి పునఃప్రారంభంతో రాష్ట్ర అభివృద్ధి కొత్త పుంతలు తొక్కుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఢిల్లీని ముంచెత్తిన వాన..

## 100 విమానాలు ఆలస్యం

**దిల్లీ: మండుటెండల్లో దేశ రాజధాని దిల్లీని భారీ వర్షం ముంచెత్తింది. శుక్రవారం తెల్లవారుజామున దిల్లీ-ఎన్‌సీఆర్ ప్రాంతంలో ఈదురుగాలులతో కూడిన కుండపోత వాన కురిసింది. ఈ వర్షంతో వేసవి నుంచి దిల్లీ వాసులకు కాస్త ఉపశమనం లభించినప్పటికీ రోజువారీ పనులకు ఆటంకం కలిగింది. పలు లోతట్టు ప్రాంతాలు జలమయమవడంతో వాహనదారులు ఇబ్బందిపడుతున్నారు.**



వర్షాల కారణంగా దిల్లీ ఎయిర్‌పోర్టులో విమానాల రాకపోకలకు అంతరాయం కలిగింది. దాదాపు 100 విమానాలు ఆలస్యంగా నడుస్తుండగా.. మరో 40 విమానాలను (%ఖీశ్రీఅస్త్రష్ట్ ాూటటవష్వేస ఎఎ ఘఱఅం%) దారి మళ్లించినట్లు అధికారులు వెల్లడించారు. దీంతో ప్రయాణికులకు ఎయిర్‌పోర్టు అడ్వైజరీ జారీ చేసింది. అటు ఎయిరిండియా, ఇండిగో కూడా ప్రయాణికులకు అలర్ట్‌లు పంపించాయి. తాజా అప్‌డేట్‌లను ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవాలని సూచించాయి.

రానున్న కొన్ని గంటల్లో దిల్లీలో ఉరుములు, మెరుపులతో కూడిన అతి భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. దీంతో రాజధానికి రెడ్ అలర్ట్ జారీ చేసింది. గంటకు 70 నుంచి 80 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తున్నాయి. ఇప్పటికే తెల్లవారుజామున కురిసిన వర్షానికి లజ్‌పత్ నగర్, ఆర్కే పురం, ద్వారక తదితర ప్రాంతాల్లో నీరు నీలిచింది.

### ఒకే ఇంట్లో నలుగురి మృతి..

భారీ వర్షానికి గానూ ద్వారకలో ఓ ఇంటిపై భారీ వృక్షం కూలిపోయింది. దీంతో ఆ ఇంట్లో నివాసం ఉండే ఓ మహిళ, ఆమె ముగ్గురు పిల్లలు ప్రాణాలు కోల్పోయారు. ఈదురు గాలులకు అనేక ప్రాంతాల్లో చెట్లు కూలిపోయాయి. కొన్ని భవనాలు ధ్వంసమయ్యాయి. ప్రజలు సాధ్యమైనంత వరకు ఇళ్లల్లోనే ఉండాలని అధికారులు సూచించారు.

అటు హరియాణాలోనూ నేడు భారీ వర్షం కురిసింది. ఝజ్జర్ ప్రాంతంలో కురిసిన వర్షానికి రహదారులు నదులను తలపించాయి. ఊహించని వాతావరణ మార్పులతో ప్రజలు అవస్థలు పడుతున్నారు.

# కమ్ముకున్న యుద్ధ మేఘాలు..

## పాక్‌కు వెయ్యి కిలోమీటర్ల దూరంలో భారత్ ఫైటర్ జెట్‌లు



**లక్నో: పహల్గాం ఉగ్రదాడితో భారత్-పాకిస్తాన్‌ల మధ్య ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఈ తరుణంలో పాకిస్తాన్‌కు కేవలం వెయ్యి కిలోమీటర్ల దూరంలో ఉన్న ఉత్తరప్రదేశ్ గంగా ఎక్స్‌ప్రెస్ హైవేపై ఫైటర్ జెట్‌లు విన్యాసాలు చేయడం చర్చాంశనీయంగా మారింది.**

ఇండియన్ ఎయిర్ ఫోర్స్ విన్యాసాలు చేస్తున్నయుద్ధ విమానాల్లో రాఫెల్, మిగ్-29, మిరాజ్ 2000 ఉన్నాయి. ఈ యుద్ధ విమానాల్ని రాత్రి వేళల్లో ల్యాండ్ చేసేలా అందుబాటులోకి తెచ్చిన యూపీ షాజహాన్‌పూర్‌లో గంగా ఎక్స్‌ప్రెస్‌వేపై నిర్మించిన నైట్ ల్యాండింగ్ స్ట్రిప్‌పై విన్యాసాలు ప్రదర్శిస్తున్నాయి. 3.5 కిలోమీటర్ల పొడవు గల ఈ ఎయిర్‌స్ట్రిప్ రాత్రి సమయంలో ఫైటర్ జెట్‌లు ల్యాండింగ్‌లకు అనుకూలంగా ఉంటుంది. ఇది ఎయిర్ ఫోర్స్ జెట్లు 24 గంటలూ ఆపరేషన్లకు వీలు కల్పించడంతో పాటు, అత్యవసర పరిస్థితుల్లో ఎక్స్‌ప్రెస్‌వేను ప్రత్యామ్నాయ రన్‌వేగా ఉపయోగించగల సామర్థ్యాన్ని అంచనా వేయడంలో సహాయపడుతుంది. దీంతో, ఉత్తరప్రదేశ్‌లో మొత్తం నాలుగు ఎక్స్‌ప్రెస్‌వే ల్యాండింగ్ స్ట్రిప్‌లు అందుబాటులో ఉండగా.. షాజహాన్‌పూర్‌లో గంగా ఎక్స్‌ప్రెస్‌వేపై ల్యాండింగ్ స్ట్రిప్ మాత్రమే రాత్రివేళల్లో ఫైటర్ జెట్‌లను ల్యాండ్ చేసుకోవచ్చు. ఈ ఆధునిక ఎయిర్‌స్ట్రిప్ ఎక్స్‌ప్రెస్‌వేపై నిర్మించబడిన భారత్‌లో తొలి రన్‌వేగా నిలిచింది. ఇది రాత్రింబవళ్ళు మిలిటరీ ఆపరేషన్లకు అనుకూలంగా రూపొందించింది. భద్రతను నిర్ధారించేందుకు రన్‌వే ఇరుప్రక్కల 250 సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేశారు.

# ఉగ్రవాదాన్ని ఉపేక్షించం

(మొదటి పేజీ నుంచి)

రాజధాని అమరావతి పనులు పునఃప్రారంభిస్తున్నామని, అమరావతి రైతులు కేవలం భూములు మాత్రమే ఇవ్వలేదని రాష్ట్రానికి భవిష్యత్తును ఇచ్చారని, రాజధాని రైతులపై ప్రశంసలు కురిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత ప్రభుత్వం అమరావతి భవిష్యత్‌ను తుడిచిపెట్టేసింది. ధర్మయుద్ధంలో అమరావతి రైతులు విజయం సాధించారు. అమరావతి రైతుల త్యాగాలు మరిచిపోలేనివి. ఉద్యమంలో అమరావతి మహిళా రైతుల పాత్ర కీలకం. అమరావతి రైతులకు కూటమి ప్రభుత్వం అండగా నిలబడిందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వివరించారు. రాజధాని రైతుల త్యాగాన్ని గత ప్రభుత్వం విస్మరించింది. గత ప్రభుత్వం దివిసీమ ఉప్పెనలా అమరావతిని తుడిచి వేసిందని పవన్ కళ్యాణ్ మండిపడ్డారు. గత ప్రభుత్వ హయాంలో అమరావతి రైతులు నలిగిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. అమరావతి రైతుల త్యాగాలను మర్చిపోలేమని చెప్పారు. రాజధాని కోసం అమరావతి రైతులు చేసిన పోరాటానికి రాజధానికి భూములు ఇచ్చిన రైతులకు తాము బాధ్యులుగా ఉంటామని డిప్యూటీ సీఎం హామీ ఇచ్చారు. రాజధానిని అద్భుతంగా నిర్మించి అమరావతి రైతుల రుణం తీర్చుకుంటామని చెప్పారు. ఎన్డీయే కేంద్రం, రాష్ట్రం సమన్వయంతో ఏపీ అద్భుతంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. రాళ్లు, రప్పల్లో మహానగరాన్ని చూసిన వ్యక్తి చంద్రబాబు అని పవన్ చెప్పారు. సైబరాబాద్‌ను చంద్రబాబు ఎలా సృష్టించారో.. అమరావతిని కూడా అలాగే అభివృద్ధి చేస్తారని పవన్ ధీమా వ్యక్తం చేశారు. ఎంతో విజన్ ఉన్న నాయకుడు సీఎం చంద్రబాబు అని కితాబిచ్చారు. ఎంతో దూరదృష్టితో హైదరాబాద్ లో హైటెక్ సిటీని నిర్మించిన చంద్రబాబు%ొ% ఇప్పుడు అమరావతికి శ్రీకారం చుట్టారని చెప్పారు. మోదీ, చంద్రబాబు నాయకత్వంలో ఏపీ దూసుకుపోతుందని, అమరావతి ప్రపంచస్థాయి రాజధానిగా ఆవిర్భవిస్తుందని ఆయన అన్నారు. దేశంలో ఉగ్రదాడి అనంతరం క్లిష్ట పరిస్థితుల్లో కూడా.. ప్రధాని మోదీ మన కోసం అమరావతికి వచ్చారని, ఇదే ఏపీపై మోదీ నిబద్ధతకు ఇదే నిదర్శనం అన్నారు. పహల్గామ్ దుర్ఘటనలో 27 మంది మరణించారని%ొ% ఈ సమయంలో ఎంతో బిజీగా ఉన్నప్పటికీ ప్రధాని మోదీ అమరావతి కోసం ఇక్కడకు రావడం అమరావతిపై ఆయనకున్న ఇష్టానికి నిదర్శనమని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకూ దేశమే తన కుటుంబంగా చేసుకుంటూ దేశాన్ని పాలిస్తున్న నరేంద్రమోదీకి రాష్ట్ర ప్రజల తరపున నమస్కారాలు తెలియచేశారు. ప్రధాని మోదీకి ఆ కనకదుర్గమ్మ మంచి ఆరోగ్యం, మరిన్ని విజయాలు ప్రసాదించాలని పవన్ దేవతామూర్తిని ప్రార్థించారు.

# మాకు నిజాయతీనే ముఖ్యం..

## ట్రంప్ చర్చల ప్రతిపాదనపై డ్రాగన్

**బీజింగ్: అమెరికా, చైనాల మధ్య పరస్పర సుంకాల నేపథ్యంలో వాణిజ్య యుద్ధం నెలకొన్న విషయం తెలిసిందే. టారిఫ్‌లపై విస్తృతస్థాయిలో చర్చలు జరిపేందుకు అమెరికా అధికారుల బృందం చైనా అధికారులను సంప్రదించింది. తాజాగా ఈ విషయంపై బీజింగ్ స్పందిస్తూ.. వాషింగ్టన్ ఇటీవల తీసుకున్న వాణిజ్య విధాన నిర్ణయాలు, సుంకాల తగ్గింపు విషయంపై అగ్రరాజ్యంతో చర్చలు జరపాలా..? వద్దా.. అని యోచిస్తున్నట్లు వెల్లడించింది. "టారిఫ్ సమస్యలపై బీజింగ్‌తో చర్చలు జరపాలనే ఆశను వ్యక్తంచేస్తూ అమెరికా సంబంధిత వర్గాల ద్వారా అనేకసార్లు సందేశాలను పంపింది. దీంతో చర్చల విషయంలో ఎటువంటి నిర్ణయం తీసుకోవాలనే విషయాన్ని అధికారులతో సంప్రదించి ఓ అంచనాకు వస్తాము" అని చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ పేర్కొంది.**



అయితే తమపై టారిఫ్ విధిస్తూ.. వాణిజ్య యుద్ధాన్ని అమెరికా ఏకపక్షంగా ప్రారంభించిందని వాణిజ్య మంత్రిత్వశాఖ ప్రతినిధి అన్నారు. ఇప్పుడు ఆ దేశం తమతో చర్చలు జరపాలంటే తమతో నిజాయతీగా ఉండాలని తెలిపారు. బీజింగ్‌తో వ్యవహరిస్తున్న తప్పుడు పద్ధతులను సరిదిద్దుకొని.. తమపై విధించిన ఏకపక్ష సుంకాలను ఎత్తివేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు. అప్పుడే అమెరికాతో బీజింగ్ సానుకూల చర్యలు చేపడుతుందని తెలిపారు.

మరోవైపు చైనానే టారిఫ్‌లపై చర్చల కోసం తీవ్రస్థాయిలో యత్నిస్తోందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పదేపదే చెబుతున్నారు. బుధవారం కూడా ఆయన మాట్లాడుతూ డీల్ కుదుర్చుకోవడానికి బలమైన అవకాశాలున్నాయని చెప్పారు. "చర్చల్లో మా నిబంధనలకు లోబడే ఒప్పందం చేసుకోనున్నాం. అదే మంచిది" అని ఆయన న్యూస్‌నేషన్ టౌన్ హాల్ కార్యక్రమంలో వెల్లడించారు. దాదాపు వారం రోజుల క్రితం ట్రంప్ ఇటువంటి ప్రకటనే చేయగా.. చైనా బహిరంగానే ఖండించింది. నాడు బీజింగ్ ప్రతినిధి గువో జియాకున్ మాట్లాడుతూ "ఇరుదేశాల మధ్య సంప్రదింపులు ఏమీ జరగడం లేదు. వాణిజ్య ఒప్పందం కుదరలేదు" అని చెప్పారు. అయితే ఈ అంశంపై భవిష్యత్తులో చర్చలకు సిద్ధమే అని చెప్పడం విశేషం. అయితే తాము చేసిన కొత్త వాణిజ్య ఒప్పందాల గురించి తమతో చర్చించడానికి 75 కంటే ఎక్కువ దేశాలు ఇప్పటికే సిద్ధంగా ఉన్నాయని వైట్‌హౌస్ పేర్కొంది.

అధికారంలోకి వచ్చినప్పటినుంచి చైనాపై టారిఫ్‌ల కొరడా విసురుతున్న ట్రంప్ (%ణశీఖ్రీస ఎతీబఎజూ%).. బీజింగ్ నుంచి దిగుమతి చేసుకొనే వస్తువులపై సుంకాన్ని 145 శాతానికి పెంచిన సంగతి తెలిసిందే. దీనికి ప్రతిగా చైనా కూడా అగ్రరాజ్య ఉత్పత్తులపై 125 శాతం టారిఫ్‌లు ప్రకటించింది. దీంతో ఇరుదేశాల మధ్య వాణిజ్య విభేదాలు

# వంద పాకిస్థాన్‌లు వచ్చినా

# మోడీ మిసైల్ ముందు మటాష్..

## నారా లోకేష్

(మొదటి పేజీ నుంచి)

ఖాయం. ఇవాళ యావత్ దేశం మన నమో వెంట నిలుస్తోంది అని అన్నారు%ొ

**కులగణన నిర్ణయం చారిత్రాత్మకం ..**

కేంద్రం ఇవాళ కులగణన చేయాలని నిర్ణయించింది. ఇది ఒక నిర్ణయం కాదు%ొ% ఇది ఒక సంచలనం అని అన్నారు లోకేష్. కులగణన చేయడానికి చాలామంది దశాబ్దాలుగా వెనుకాడుతుంటే, మన నమో ధైర్యంగా నిర్ణయం తీసుకున్నారు. నమోకు మన అమరావతి అంటే ఎంతో ప్రేమ. ఆయన ఢిల్లీలో ఎంతో బిజీగా ఉన్నప్పటికీ, మన అమరావతి కోసం వచ్చారు. ఆయన ఏపీకి కావాల్సినవన్నీ అందిస్తున్నారు, కోరిన కోర్కెలు తీర్చుతున్నారు. మొన్ననే విశాఖపట్నం వచ్చి రైల్వే జోన్, ఎన్టీపీసీ, నక్కపల్లి డ్రగ్ పార్క్ కు నిధులు కేటాయించారు. ఏకంగా విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రారంభించారు. ఇప్పుడు అమరావతి వచ్చి నిధులే కాదు పనులు కూడా ప్రారంభించబోతున్నారు" అని లోకేశ్ వివరించారు.

# మతం మారితే ఎస్సీ హోదా రద్దు

(మొదటి పేజీ నుంచి)

హైకోర్టు తాజాగా ఓ కీలక తీర్పు వెలువరించింది. ఎస్సీలు మతం మారి వేరే మతంలోకి వెళ్తే వారికి ఉన్న హోదా రద్దవుతుందని తేల్చిచెప్పింది. దీంతో రాష్ట్రంలో మతం మారాలనుకునే ఎస్సీలకు ఇది శరాఘాతంగా మారబోతోంది. అలాగే మత మార్పిడులకు కూడా చెక్ పడనుంది.బాపట్ల జిల్లాకు చెందిన ఎస్సీ అయిన ఆనంద్ అనే పాస్టర్ తాను నిర్వహిస్తున్న చర్చి వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటున్న కొందరిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. 2021లో చందోలు పోలీసులకు అట్రాసిటీ చట్టం కింద వీరిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఫిర్యాదు చేశారు. తాను మతం మారిన విషయాన్ని చెప్పకుండా ఎస్సీలకు వర్తించే అట్రాసిటీ చట్టం ప్రకారం చర్యలు కోరాడు. దీంతో పోలీసులు కూడా మతం మారిన విషయం పట్టించుకోకుండా అతని ఫిర్యాదు ప్రకారం అట్రాసిటీ కేసులు నమోదు చేశారు. ఈ వ్యవహారంపై బాధితులు హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు ఎస్సీలు మతం మారిన రోజే వారి ఎస్సీ హోదా రద్దవుతుందని తేల్చిచెప్పింది. కాబట్టి పోలీసులు పాస్టర్ ఫిర్యాదుపై కేసు నమోదు చేసి ఛార్జిషీట్ వేయకుండా ఉండాల్సిందని వ్యాఖ్యానించింది. ఈ కేసును కొట్టేస్తూ కీలక తీర్పు ఇచ్చింది. దీంతో ప్రస్తుతం గుంటూరు ఎస్సీ, ఎస్టీ కేసుల్ని విచారిస్తున్న కోర్టులో ఉన్న ఈ కేసును మూసేయాల్సి ఉంటుంది.రాష్ట్రంలో మతమార్పిడులు పెరుగుతున్న నేపథ్యంలో హైకోర్టు ఇచ్చిన తీర్పు కీలకంగా మారింది. ముఖ్యంగా ఎస్సీలుగా ఉంటూ మతం మార్చుకుని అట్రాసిటీ చట్టాల ప్రకారం కేసు నమోదు చేయాలంటూ ఫిర్యాదులు చేస్తున్న వారికి హైకోర్టు తీర్పు షాకిచ్చింది. హైకోర్టు తీర్పుతో ఇలాంటి మరిన్ని కేసులు ముందుకు రావొచ్చని తెలుస్తోంది. అలాగే పోలీసులు కూడా మరోసారి ఇలాంటి కేసులు నమోదు చేయకుండా అడ్డుకట్ట వేసినట్లయింది.

# ఉగ్రవాదంపై భారత్‌కు మా సంపూర్ణ మద్దతు: తేల్చిచెప్పిన అమెరికా

**అమెరికా : అమెరికా నుంచి పాకిస్థాన్‌కు మరోసారి చేదు ప్రకటన వెలువడింది. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా తాము భారత్ పక్షాన నిలబడతామని అగ్రరాజ్యం పేర్కొంది. ప్రధాని నరేంద్రమోదీకి సంపూర్ణ మద్దతు ఇస్తామని అమెరికా విదేశాంగశాఖ ప్రతినిధి టామీ బ్రూస్ వెల్లడించారు. ఆమె రోజువారీ ప్రెస్ బ్రీఫింగ్స్‌లో భాగంగా గురువారం ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్-పాక్‌లు బాధ్యతయుతంగా సుదీర్ఘ శాంతి కోసం అవసరమైన పరిష్కారంపై పనిచేయాలని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో వ్యాఖ్యలను ఆమె పునరుద్ఘాటించారు. భారత్-పాక్ ఉద్రిక్తతలను అమెరికా చాలా జాగ్రత్తగా గమనిస్తోందని పేర్కొన్నారు.**



"అధ్యక్షుడు ట్రంప్ గత వారం ప్రధాని మోదీతో మాట్లాడుతూ తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. టెర్రరిజానికి వ్యతిరేకంగా భారత్ పక్షాన నిలుస్తామని పేర్కొన్నారు. ఇక మా విదేశాంగ మంత్రి ఇరుదేశాలు చర్చలకు వెళ్లేలా ప్రోత్సహిస్తున్నారు. అదే దక్షిణాసియాలో శాంతి నెలకొల్పుతుందని పేర్కొన్నారు. మేము ఇరుదేశాల ప్రభుత్వాలతో టచ్‌లో ఉన్నాం" అని బ్రూస్ వెల్లడించారు.

ఇటీవల అమెరికా విదేశాంగ మంత్రి రూబియో పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌తో మాట్లాడుతూ పహల్గాం ఉగ్రదాడిని ఖండించాలని సూచించారు. అదే సమయంలో పాక్ అధికారులు దర్యాప్తునకు పూర్తిగా సహకరించాలని కోరారు. ఇరుదేశాలు ప్రత్యక్ష సంబంధాలను పునరుద్ధరించుకోవాలని తెలిపారు. తాజాగా అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ కూడా ఉగ్రవాదం విషయంలో భారత్ పక్షానే స్పందించారు. "పర్యాటకులపై ఉగ్రదాడి ఘటన దిగ్భ్రాంతికరం. దీనికి భారత్ ప్రతిస్పందించడం సరైనదే. అయితే, అది విస్తృత ప్రాంతీయ సంఘర్షణలకు దారితీయనివిధంగా ఉంటుందని మేం విశ్వసిస్తున్నాం. పాకిస్థాన్ కూడా ఈ విషయంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆశిస్తున్నాం. కొన్నిసార్లు పాక్ భూభాగం నుంచి కార్యకలాపాలు సాగిస్తున్న ఉగ్రవాదులను వేటాడటంలో భారత్ చేస్తున్న ప్రయత్నాలకు వారు సహకరించాలి" అని జేడీ వాన్స్ ఓ పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో వెల్లడించారు. పహల్గాం దాడి జరిగే సమయానికి వాన్స్ సతీసమేతంగా భారత్ పర్యటనలో ఉన్నారు.




డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా

తెలుగురాష్ట్రం దినపత్రిక

https://epaper.teluguraastram.com

శనివారం 03 మే 2025

# ప్రధానమంత్రి సభకు తరలివెళ్ళిన కూటమి నేతలు



**ఐ.పోలవరం మే 01 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ప్రధానమంత్రి నరేంద్రమోడీ అమరావతి పర్యటనకు రానున్న నేపథ్యంలో శుక్రవారం ఐటిడిఎ పిఒ రాములు నాయక్ ఆధ్వర్యంలో పోలవరం మండలం నుండి కూటమి నేతలు, ప్రజలు ప్రత్యేక బస్సులలో అధిక సం ఖ్యలో అమరావతి బయల్దేరి వెళ్ళారు. ఈ సందర్భంగా అమరావతి యాత్ర బస్సులను ఏపి ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ అమరావతి పునర్నిర్మాణ సంకల్పం చంద్రబాబు కార్యదక్షతకు నిదర్శనమన్నారు. గడిచిన ఐదేళ్ళ కాలంలో రాష్ట్రం కోల్పోయిన అభివృద్ధిని చంద్రబాబు మళ్ళీ తీసుకువస్తున్నారన్నారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్, ప్రధాని మోదీ నాయకత్వంలో రాష్ట్రం మళ్ళీ పూర్వ వైభవాన్ని సంతరించుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ చెరుకూరి శ్రీనివాస్ బాబు, కూటమి నేతలు బొడ్డు కృష్ణ, నునకాని రాంబాబు,మాగంటి రాము, కొత్తపల్లి సత్యన్నారాయణ, పాదం ప్రసాద్ ఆకల రాజా, గుబ్బా రాంబాబు, మంగిన కొండ, పొట్నూరి నారాయణరావు, గునపర్తి చిన్ని తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి ప్రత్యేక డిఎస్సీకై ఆర్డినెన్స్ తీసుకురావాలి

## -ఆదివాసి గిరిజన సంఘం, సిపిఎం డిమాండ్



**ఐ.పోలవరం మే 01 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

మెగా డీస్సీలో ఆదివాసీలకు అన్యాయం జరిగిందని ఆదివాసీల కోసం ప్రత్యేక డిఎస్సీకై ఆర్డినెన్స్ తీసుకురావాలని ఆదివాసీ గిరిజన సంఘం సిపిఎం డిమాండ్ చేశాయి. శుక్రవారం ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కారం భాస్కర్ నాయకత్వంలో పోలవరం మండలంలో జరిగిన మన్యం బంద్ కార్యక్రమంలో ఏటిగట్టు సెంటర్లో మానవహారం నిర్వహించి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ సిఎం చంద్రబాబు పాడేరు ఎన్నికల సభలో జో నెం 3 కు చట్ట భద్రత కల్పిస్తామని ఇచ్చిన హామీని మరవడం దారుణమన్నారు. జీవొ నెం 3 ని సుప్రీం కోర్డు రద్దుచేసి నేటికి 5 సంవత్సరాలు కావస్తున్నా పునరుద్ధణకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోలేదన్నారు. జగన్ ప్రభుత్వ అడుగులకు మడుగులు ఎత్తుతున్న కూటమి ప్రభుత్వం కూడా ఆదివాసీలకు తీరన అన్యాయం చేసిందన్నారు. రాష్ట్ర ప్రభత్వం ప్రకటించిన మెగా డిఎస్సీ ఆదివాసీలను తీవ్ర నిరాశకు గురి చేసిందన్నారు. ఆదివాసీ ప్రత్యేక డిఎస్సీ ప్రకటనలకే పరిమితమయ్యిందన్నారు. ఆదివాసీలకు నూటికి నూరు శాతం ఉద్యోగ ఉపాధ్యాయ రిజర్వేషన్ హామీ గాలికొదిలేసారన్నారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో 1035 పోస్టులకు కేవలం 61 పోస్టులు మాత్రమే ఎస్టీలకు కేటాయించడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బొరగం భూచంద్రం, మడివి చలపతి, జి. పాండవులు, కె. పోశీరత్నం, ఎస్. సాయికృష్ణ, డి.లక్ష్మి, టి. లక్ష్మి, జి. కృష్ణ కె.బాలరాజు, జయలక్ష్మి, కె రాజు పాల్గొన్నారు.

# కుల గణన చిత్తశుద్ధితో నిర్వహించాలి




**మలికిపురం, మే 01 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

బహుజన ఐక్య పోరాటం ఫలితంగానే సమగ్ర కులగననకు కేంద్రం సముఖంగా స్పందించిందని బహుజన్ సమాజ్ పార్టీ రాజోలు నియోజకవర్గ అధ్యక్షులు ఆకుమర్తి భూషణంఅన్నారు. బుధవారం మల్కిపురం పూలే అంబేద్కర్ భవన్లో పార్టీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. పూలే విగ్రహానికి పుష్పాలంకరణ చేసి నివాళి అర్పించారు. గత 40 సంవత్సరాలుగా బీసీ కుల గణన జరపాలని బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన పలు కార్యక్రమాల ఫలితంగానే కేంద్రం దిగి వచ్చిందని, ఇంతవరకు బీసీ కుల గణనకు అడ్డుపడిన కాంగ్రెస్ పార్టీ, 2021లో సమగ్ర కుల గణనకు వ్యతిరేకంగా బిజెపి అఫిడవిట్ దాఖలు చేయడంతో కాంగ్రెస్ తన స్టాండ్ ను మార్చుకుందని, ఇప్పుడు తమ పోరాటం వల్లే కేంద్రం కులగణన ను చేపడుతుందని ఆ పార్టీ నేతలు చెప్పడంహాస్యాస్పదం అన్నారు.కులగననకు వ్యతిరేకంగా నాయకత్వం వహించిన వర్గాలు కాంగ్రెస్,బిజెపి పార్టీలకు చెందిన వారేనని చరిత్ర మర్చిపోవద్దని అన్నారు.కులగననలో ఎటువంటి అవకతవకలకు పాల్పడకుండా నిబద్ధతతో కులగణన జరపాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సాధికారక సంక్షేమ అధ్యక్షులు గుబ్బల బాబ్జి, బహుజన సమాజ్ పార్టీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రధాన కార్యదర్శి భూసి జాన్ మోసే, కోశాధికారి జనిపల్లి నాని, సఖినేటిపల్లి మండల అధ్యక్షులు నల్లి రాజ్ కుమార్,మలికిపురం మండల అధ్యక్షులు మోకా శీను బాబు,పెదపూడి రవి,కుసుమ పద్మ, జి వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులంతా సంఘటితంగా ఉండాలి

## -ఎ వన్ సేవాసమితి అధ్యక్షులు చెల్లుబోయిన శ్రీనివాస్



**మలికిపురం, మే 01 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

సంఘటన ఉండాలని ఈ వన్ సేవాసమితి అధ్యక్షులు చెల్లుబోయిన శ్రీనివాస్ పిలుపునిచ్చారు. కార్మిక దినోత్సవం సందర్భంగా గురువారంశ్రీ అరుణోదయ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మే డే కార్యక్రమం యూనియన్ ప్రెసిడెంట్ నక్కా రామారావు అధ్యక్షతన ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎ1 సేవాసమితి అధ్యక్షులు చెల్లిబోయిన శ్రీనివాస్ చేతుల మీదుగా అరుణ పతాకాన్ని ఎగురవేశారు.సఖినేటిపల్లి మండల టిడిపి అధ్యక్షులు ముప్పర్తి నాని,తాడి సత్యనారాయణ మేడే ఉద్దేశించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో డా.తాడి మోహన్ బాబు,నల్లి శివకుమార్,తాడి సహదేవ్,యూనియన్ గౌరవ అధ్యక్షులు నక్కా శ్రీమన్నారాయణ,కార్యదర్శి నల్లి ప్రసాదరావు,ఉపాధ్యక్షులు అప్పారి శ్రీనివాసరావు,కోశాధికారి పాటి శ్రీనివాసరావు,సహాయ కార్యదర్శి రాపాక శ్యామ్,మేడిది కుమార్,జల్లి ధర్మేంద్ర,దొండపాటి ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఎంపికైన చింతా శ్రీనివాస్ ను అభినందించిన జేఏసీ



**రాజోలు మే 01 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

రాజోలు మండల మాలల న్యాయపోరాట సమితి జేఏసీ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఎంపికైన శివకోడు గ్రామానికి చెందిన చింతా శ్రీనివాస్ ను శుక్రవారం మండల జేఏసీ నాయకులు బుద్ధ భగవానుడు ప్రతిమను అందించి అభినందించారు. ఈ మేరకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమజిల్లా రాజోలు పట్టణంలో సోమవారం జరిగిన జేఏసీ అత్యవసర సమావేశంలో శివకోడు గ్రామానికి చెందిన చింతా శ్రీనివాస్ ను పెద్దల సమక్షంలో మాలల న్యాయ పోరాట సమితి ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఎంపిక చేయ్యడం జరిగిందని జేఏసీ మండల అధ్యక్షులు మట్టా సురేష్ కుమార్ తెలిపారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాలల న్యాయపోరాట సమితి ఆర్గనైజింగ్ కార్యదర్శిగా మండల జేఏసీ నాయకులతో కల్సి పని చేస్తానని చింతా శ్రీనివాస్ మాట్లాడారు. జేఏసీ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఎంపికైన చింతా శ్రీనివాస్ ను రాజోలు నియోజకవర్గ జేఏసీల ముఖ్య సలహాదారు బత్తుల మురళీకృష్ణ,నియోజకవర్గ జేఏసీ జాయింట్ కార్యదర్శి శ్రీధర్ చిలకపాటి,రాజోలు మండల జేఏసీ అధ్యక్షులు మట్టా సురేష్ కుమార్,మోకా సురేష్ కుమార్ తదితరులు అభినందించారు

# నేషనల్ హ్యూమన్ రైట్స్ ఏపీ ఉపాధ్యక్షునిగా గారపాటి

**ఆలమూరు, మే 01 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**



నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం పెదపళ్ల గ్రామానికి చెందిన గారపాటి శ్రీనివాసరావు నియమితులయ్యారు. గారపాటి ని రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమిస్తూ నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఢిల్లీ నుంచి ఉత్తర్వులు జారీ చేశారు. చింతలూరు సాగునీటి సంఘం అధ్యక్షునిగా ఆయన ఇటీవల కాలంలో చేపడుతున్న పలు కార్యక్రమాలను గుర్తించి గారపాటి శ్రీనివాస్ ను నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆంధ్రప్రదేశ్ లేబర్,చైల్డ్ రైట్స్ విభాగంలో ఆయనను ఉపాధ్యక్షులు గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. నేషనల్ కౌన్సిల్ ఉపాధ్యక్షుడిగా నియమితులైన శ్రీనివాస్ ను పలువురు అభినందించారు.

# కడియం నుంచి రాజధాని పునఃప్రారంభ వేడుకలకు



**కడియం,మే 2 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా రాష్ట్ర ప్రజా రాజధాని పునఃప్రారంభ వేడుకలకు కడియం మండలం నుంచి పలువురు తరలి వెళ్లారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఉచిత బస్సుల ద్వారా వారు ఈ వేడుకలకు వెళ్లారు.అమరావతిలో జరిగే వేడుకలకు వెళ్లే బస్సులను శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమములో కడియం ఉప సర్పంచ్ వెలుగబంటి నాని,మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి కె.రమేష్,మండల పరిపాలన అధికారి పి.సుబ్బారావు,డిప్యూటీ తహశీల్దార్ మహా లక్ష్మి,మండల వ్యవసాయ శాఖ అధికారణి ద్వారకాదేవి,మండల ఉద్యానవన శాఖ అధిలారి సుధీర్ కుమార్, పంచాయతీ కార్యదర్శిలు యం. శ్రీనివాస్ రెడ్డి,ఏ.పి.యం ఎ.నాగ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# బాలికల భవితకు కిశోరి వికాసం.

## -కిశోరి వికాసంపై పోస్టర్ ను విడుదల చేసిన జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి



**ఏలూరు,మే,2, (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

యుక్తవయస్సులో ఉన్న బాలికలు, మహిళల ఉజ్వల భవిష్యత్ కు కిశోరి వికాసం కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పేర్కొన్నారు. కౌమార బాలికల సాధికారిత లక్ష్యంగా జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన కిశోరీ వికాశంపై గోడపత్రికను శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆవిష్కరించారు. ఈనెల 2వ తేదీ నుంచి జూన్ 10 వరకు వివిధ శిక్షణా కార్యక్రమాలను యుక్తవయస్సు బాలికలకు అందిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివిధ శాఖలను సమన్వయం చేసుకుంటూ జిల్లాలో ఈ ప్రత్యేక సమ్మర్ క్యాంపెయిన్ గ్రామ, వార్డు స్థాయిలో కిశోరీ బాలికల సాధికారత కొరకు ఆరు అంశాలను చర్చిస్తూ ముందుకు సాగే విధంగా పుస్తకాలను రూపొందించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా యుక్తవయస్సు బాలికలకు విద్య ప్రాముఖ్యత, సంపూర్ణ ఆరోగ్యం, రుతుపరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, ఉన్నత విద్య, కెరీర్ మార్గదర్శనం, రక్షణ అంశాలు, బాల్య వివాహాల వలన కలిగే దుష్ప్రభావాలు, సైబర్ భద్రత, పోక్సో చట్టం వంటి అంశాల్లో శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. బాలల సంరక్షణ కు అవసరం అయిన టోల్ ఫ్రీ నెంబర్ చైల్డ్ హెల్ప్ లైన్ 1098 సేవల వినియోగం, స్వీయ రక్షణ, ఆర్థిక నిర్వహణ, నాయకత్వం, నిర్ణయాధికారం, లింగ వివక్ష, పునరుత్పత్తి ఆరోగ్యం, శారీరక వ్యాయామం, యోగా వంటి పలు అంశాలపై వారికి వేసవి సెలవులలో అంగన్వాడీ,సచివాలయ కేంద్ర పరిధిలో నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం శిక్షణ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. గ్రామ/వార్డు స్థాయి వనరుల బృందం, అంటే మహిళా పోలీసు, అంగన్వాడీ కార్యకర్త, ఏ.ఎన్.ఎం, వి.ఓ నాయకురాలు/సభ్యురాలు, సి.ఆర్పి లేదా విద్యా కార్యదర్శి, రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన క్యాలెండర్ ప్రకారం నిర్దేశిత బోధన ఆయా అంశాల మీద సంబంధిత రిసోర్స్ పర్సన్ ద్వారా అవగాహనా తరగతులు (గ్రూపు చర్చలు) నిర్వహిస్తారన్నారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులు తమ నియంత్రణలో పని చేసే ఫీల్డ్ స్థాయి సిబ్బందికి అవసరమైన సూచనలు జారీ చేయాలన్నారు. ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, గ్రామ, వార్డు స్థాయి బాలల సంక్షేమ, సంరక్షణ కమిటీ సమావేశాలు శుక్రవారం అన్ని సచివాలయాల్లో తప్పనిసరిగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందుకు సంబంధించి మహిళా పోలీసులు సదరు కమిటి కి మెంబర్ కన్వీనర్ గా ప్రధాన భూమిక పోషిస్తారని తెలిపారు. ప్రతిరోజూ నిర్వహించే కార్యక్రమాలను ఈసాధన పోర్టల్ లో అప్లోడ్ చేయాలి, ఈ వేసవి కార్యక్రమం మొత్తం విజ్ఞానవంతం గా,ఆనందోత్సాహంగా ఉండాలని దీనిలో ప్రతీ కిశోర బాలిక పాల్గొనేలా చూడాలనీ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేసినారు. కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ సాధికారత అధికారి పి. శారద,జిల్లా బాలల సంరక్షణా అధికారి డాక్టర్ సి హెచ్. సూర్య చక్రవేణి, డిపిహెచ్ఎన్ఓ జ్యోతి, పిడి ఆఫీస్ ఈవో వి. మల్లిక, చైల్డ్ హెల్ప్ లైన్ కో ఆర్డినేటర్ రాజు, డి సి పి యు సిబ్బంది జాహ్నవి, సునీత, మాధవి, రాజ కుమార్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# వెంప వేసవి సెలవుల క్యాంప్.



**భీమవరం, మే 2(తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

భీమవరం ప్రాజెక్టు పరిధి లో గల వెంపగ్రామములో 5 అంగన్వాడీ సెంటర్స్ పరిధి లొ కిషోరీ బాలికలకు వేసవి సెలవుల సమ్మర్ క్యాంప్ క్లాసెస్ ప్రారంబించడ మైనది. ఈ సందర్భంగా గ్రామ పెద్ద కలిదిండి రామచంద్ర రాజు మాట్లాడుతూ మే 2 వ తేదీ నుండి జూన్ 10 వ తేదీ వరకు ఈ క్యాంపు జరుగుతుందన్నారు. వెంప ప్రాథమిక పాఠశాల( స్పెషల్) ప్రధానోపాధ్యాయులు వీరవల్లి రమేష్ మాట్లాడుతూ ఈ క్యాంపు ప్రతీ మంగళవారం, శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాలలో నిర్వహిస్తున్నారన్నారు.గ్రామ సర్పంచ్ ఇంజెటి. రామలక్ష్మి , సూపర్వైజర్ కనకమహాలక్ష్మి మాట్లాడుతూ ఈ కార్యక్రమాల ద్వారా కిషోరీ బాలికలను చైతన్య వంతులుగా తీర్చిదిద్దాలని ముఖ్య ఉద్దేశ్యాం అన్నారు. కిషోరీ బాలికలరుతుక్రమం పరిశుభ్రత, బాల్యవివాహాల వలన కలిగే నష్టాలు, బాలల హక్కుల రక్షణ, చట్టం, కౌమారదశలో రక్త హీనత, మొదలగు అంశాలు పై అవగాహనకలిగించడం జరిగింది. ఈ కార్యక్రమం ఐదుగురు కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ అరుణ, విజయలక్ష్మి, , ప్రసన్న, వెంకట లక్ష్మి. రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# నేడు కడియంలో రూ.4 కోట్ల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపనలు

**కడియం,మే2(తెలుగురాష్ట్రం ప్రతినిధి)**



తూర్పుగోదావరి జిల్లా మండల కేంద్రమైన కడియం గ్రామ పంచాయతీ పరిధిలో శనివారం నాలుగు కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనులకు రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి శంకుస్థాపన చేస్తారని ఎంపీపీ వెలుగుబంటి వెంకట సత్య ప్రసాద్ తెలిపారు. వీటిల్లో ముఖ్యంగా రూ. 2.45 కోట్లతో విద్యుత్ సబ్ స్టేషను నిర్మాణం ఉంది.సుదీర్ఘకాలంగా ఈ సబ్ స్టేషన్ సమస్య వెంటాడుతుంది. ఒక మండల కేంద్రానికి సబ్ స్టేషన్ లేకపోవడం పెద్ద లోటుగానే కనిపిస్తుంది. అలాగే రూ.76.50 లక్షలతో 60 వేల లీటర్ల సామర్థ్యం గల వాటర్ ట్యాంకు నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. అలాగే మేకల దెబ్బలో రూ. 45 లక్షలతో సిమెంట్ రోడ్డు, పడాల వారి వీధిలో రూ.28 లక్షలతో సిమెంట్ రోడ్డు, సుబ్బారావుపేటలో రూ. ఆరు లక్షలతో నిర్మించబోయే సిమెంట్ రోడ్లు కు ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరి శంకుస్థాపన చేస్తారని ఎంపీపీ ప్రసాద్ వివరించారు.

# ఎంపీడీవోకి వేణుగోపాల్ నాయక్ వినతి పత్రం



**టీ. నర్సాపురం, మే2(తెలుగురాష్ట్రం ప్రతినిధి):** టి.నర్సాపురం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో మణి కుమారిని బంజారా భజరంగీభేరి సంఘ ప్రధాన కార్యదర్శి భూక్యా వేణుగోపాల్ నాయక్ కలిసి వినతి పత్రం అందజేశారు. గిరిజన గ్రామమైన కృష్ణాపురం తండాలో లంబాడీలు పనులు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని, మహాత్మా గాంధీ గ్రామీణ జాతీయ ఉపాధి హామీ పథకం కింద వారికి వ్యవసాయ సీజన్ పనులు మొదలయ్యే వరకు పనులు కల్పించాలని కోరారు. ఆ అభ్యర్థనకు ఎంపీడీవో మణి కుమారి సానుకూలంగా స్పందించారని అన్నారు.

# గౌరీదేవిపేట పంచాయతీలో నీటి తొట్లు ప్రారంభం



**ఏటపాక, మే2 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)** ఏటపాక మండలం గౌరీదేవి పేట గ్రామపంచాయతీ పరిధిలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద మూడు నీటి తొట్లు ప్రారంభించారు. పల్లె పండుగ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తీసుకున్న ఈ గొప్ప నిర్ణయం పట్ల పల్లెలోని ప్రజలందరూ ఆనందంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు. వేసవి సమయంలో పశువులకు, గొర్రెలకు, మేకలకు తాగునీటి సౌకర్యం నీటి తొట్లు కట్టించి ఈ విధంగా చేయటం వల్ల చాలా మంచి కార్యక్రమంగా పరిగణిస్తున్నారు. ఈ మూడు నీటి తోట్టెలే కాకుండా గ్రామపంచాయతీకి బాడిసవారి గుంపులో ఒక నీటి తొట్టి, గౌరీదేవి పేట కాలనీలో మరొక నీటి తొట్టి నిర్మాణం జరుగుతుంది. అంతేకాకుండా కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అనేక అభివృద్ధి కార్యక్రమాల్లో ఇది ఒకటి. రాబోయే కాలంలో గ్రామంలోని ఇంటర్నెట్ సౌకర్యం, సిసి రోడ్లు కూడా నిర్మించడం జరుగుతుందని వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉలవల శివ కనకరాజు, ఉపసర్పంచ్ మడకం నరసింహారావు, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అమరవరపు రాము, మల్లెల లక్ష్మణరావు, కాటుబోయిన నాగేశ్వరరావు, షేక్ రఫీ, మడకం ధర్మరాజు, కాటుబోయిన మోహన్ రావు, మల్యాల సాయి సంపత్ మోహన్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కాగర్ ఆపరేషన్ నిలిపివేసి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి





## -సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు శ్రీనివాస్

**జంగారెడ్డిగూడెం, మే 2(తెలుగురాష్ట్రం ప్రతినిధి)** రాజ్యాంగబద్ధంగా నడుచుకోవాల్సిన కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సూత్రాలకు విరుద్ధంగా ఆదివాసీలను వారికి అండగా ఉన్న మావోయిస్టులను మార్చేందుకు కర్రిగుట్ట అడవులను చుట్టుముట్టడాన్ని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు పి. శ్రీనివాసరావు ఖండించారు.ఆపరేషన్ కాగర్ వెంటనే ఆపివేయాలని మావయ్య వస్తువులతో శాంతి చర్చలు జరపాలని న్యూ డెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఫోరండ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ కాశ్మీర్లో టూరిస్టులకు ప్రజలకు భద్రత కల్పించడంలో ఎఫలమైన ప్రభుత్వం కర్రి కొట్ట అడవుల్లో మాత్రం పదివేల మందికి పైగా సైన్యాన్ని దింపి ఆదివాసులను మావోయిస్టులను హతమార్చడానికి కూంబింగ్ చేయడం దుర్మార్గమన్నారు. మావోయిస్టుల ఇతర లక్షల ఇట్ల పార్టీలు నిజమైన భూసంస్కరణలను కోరుతున్నారని భూమికోసం భుక్తి కోసం పోరాడుతున్నారని గుర్తు చేశారు. అటవీ ప్రాంతాల్లో ఖనిజ సంపదను కార్పొరేట్లకు దోశ పెట్టే కేంద్ర చర్యలను వారు నిలువనిస్తున్నారని అందుకే కేంద్రం మావోయిస్టులను వస్తువులను ఆదివాసులను హతమార్చడానికి కాగార్ పేరుతో ఏకపక్ష దాడులకు కోరుకుంటున్నదని విమర్శించారు. ఒకవైపున మావియోస్టులు శాంతి చర్చలకు సిద్ధమని ప్రకటన చేస్తున్న కేంద్రం వారి చంపే లక్ష్యంతో దాడులు దిగటం ప్రజాస్వామిక విధానాలకు విరుద్ధమన్నారు.కావున కాగార్ ఆపరేషన్ వెంటనే నిలిపివేసి మావోయిస్టులతో శాంతి సచ్చలు జరపాలని డిమాండ్

# తెలుగు తమ్ముళ్ల ఆధ్వర్యంలో ఘనంగా బొడ్డు నాలుగో వర్ధంతి.

## - పలువురు ఘనంగా నివాళులు.



**కోరుకొండ మే 2 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):** రాజానగరం నియోజకవర్గం తెలుగు తమ్ముళ్ల ఆధ్వర్యంలో కీర్తిశేషులు బొడ్డు భాస్కర రామారావు నాలుగో వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం బూరుగుపూడి గేటు వద్ద ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బొడ్డు భాస్కర రామారావు వర్ధంతి సందర్భంగా రాజానగరం నియోజకవర్గం తెలుగు తమ్ముళ్లు బొడ్డు చిత్రపటానికి పూలమాలు వేసి,ఘనంగా నివాళులర్పించారు. బొడ్డు భాస్కర రామారావు తనయుడు, రాజమహేంద్రవరం రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి తన తండ్రి స్వర్గీయ బొడ్డు భాస్కర రామారావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు భాస్కర రామారావు సేవలను కొనియాడుతూ వెంకటరమణ చౌదరి రాజకీయాల్లో తండ్రిని మించిన తనయుడుగా ఎదగాలని ఆకాంక్షించారు. భాస్కర రామారావు తెలుగుదేశం పార్టీలో తనదైన శైలిలో ముఖ్యభూమిక పోషించారని, శాసనసభ్యులుగా,ఎమ్మెల్సీగా, ప్రణాళిక బోర్డు ఉపాధ్యక్షులుగా ప్రజలకు విశేష సేవలు అందించారన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు కంటే నాగ కేశవరావు, రొంగల శ్రీనివాస్,తెలగంశెట్టి శ్రీనివాస్, దూది కాంతారావు, గంగిశెట్టి చంటిబాబు, మార్ని రాము, మార్ని బుజ్జి, ఆరుబోలు పద్దరాజు, బుద్ధ బాపూజీ, కొయ్యే సామ్యూల్, తదితరులు పాల్గొన్నారు.

# చిట్టూరి ఆశయాలను ముందుకు తీసుకువెళదాం

## -సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు



**రాజమహేంద్రవరం, మే 01 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)** జట్ల సంఘం నిర్మాత, సీనియర్ కార్మిక నాయకులు చిట్టూరి ప్రభాకర్ చౌదరి నిరంతరం ప్రజల కోసము పనిచేశారని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడానికి పార్టీ శ్రేణులు కృషి చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు పిలుపు నిచ్చారు. శుక్రవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో కామ్రేడ్ చిట్టూరి 4వ వర్ధంతి సభ జరిగింది ఈ సందర్భంగా ఆయనకు పార్టీ నేతలు, జట్ల సంఘం అధికారబడి, కమిటీ సభ్యులు సంతాపం వ్యక్తం చేస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ కామ్రేడ్ చిట్టూరి ప్రభాకర చౌదరి బాల్యం నుండే కమ్యూనిజం పట్ల ఆసక్తి కనబరిచారని, మరణించే వరకు పార్టీ కోసం కృషి చేసిన వ్యక్తి అని అన్నారు. కార్మిక సమస్యలపై పోరాటాలు చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేయాలని కోరారు. జాట్ల సంఘము అధ్యక్షులు ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ కుండ్రపు రాంబాబు మాట్లాడుతూ జట్ల సంఘము నిర్మాణంలో కార్మికుల క్రమశిక్షణలో ఆయన పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ప్రతి కార్మికుడు రాజకీయ వర్గ చైతన్యం తో ఉండాలని అధ్యయనం చేసి పార్టీ, ఏఐటీయూసీ నిర్మాణానికి అవసరమైన సూచనలు చేశారని తెలిపారు. ఈ సమావేశంలో సీపీఐ నగర కార్యదర్శి వి కొండలరావు, జట్ల సంఘము కార్యదర్శి సప్ప రమణ, నగర కార్యవర్గ సభ్యులు ఎస్ నౌరుజి, సేపని రమణమ్మ, నల్ల రామారావు టి నాగేశ్వరావు, అధికారబడి నాయకులు దేముడు బాబు, వెంకటరావు బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన లబ్ధిదారులను గుర్తించాలి

## -జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాముడు


**రాజమహేంద్రవరం, మే 01 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**




మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధికి చేయూత నివ్వడం కోసం ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన కింద లబ్ధిదారులను గుర్తించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు అన్నారు. జిల్లా కలెక్టరేట్ దృశ్య మాధ్యమ సమావేశ మందిరంలో సమన్వయ శాఖల అధికారులతో పీఎం మత్స్య సంపద యోజన పథకం, ఇతర పథకాలు అమలు చేయడంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు మాట్లాడుతూ ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకానికి సంబంధించి జిల్లా స్థాయిలో కమిటీ ఏర్పాటు చెయ్యడం జరిగిందన్నారు. జిల్లా కమిటీలో చైర్ పర్సన్‌గా జిల్లా కలెక్టర్, మెంబర్ సెక్రటరీగా జిల్లా మత్స్య శాఖ అధికారి, మెంబర్లుగా డ్వామా, డిఆర్‌డిఎ, భూగర్భ జలాలు, లీడ్ బ్యాంకు జిల్లా అధికారులు ఉంటారని తెలిపారు. జిల్లాలో ఉన్న మత్స్య కారులకు ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వ పథకాలు అమలు చేసేందుకు జిల్లాలోని అన్ని మండలాల్లో లబ్ధిదారులను గుర్తించాల్సి ఉందన్నారు. తూర్పు గోదావరి జిల్లాలో మత్స్యకారుల ఆదాయాన్ని పెంచడం, మత్స్య పరిశ్రమను అభివృద్ధి చేయడం, మత్స్య ఉత్పత్తిని పెంచడం కోసం సమర్థవంత మైన పనితీరు, కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి స్పష్టం చేసినట్లు పేర్కొన్నారు. అందుకు సంబంధించి క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి, అర్హులైన లబ్ధి దారులను గుర్తించాలని అధికారులను ఆదేశించారు. మత్స్యకారులకు సంబంధించి వివిధ ప్రభుత్వ పథకాలతో కూడిన అర్హత కలిగిన లబ్ధిదారులు ప్రతిపాదనలు సిద్ధం చేసేందుకు కార్యాచరణను మార్గదర్శకాలను అనుసరించాల్సి ఉంటుందన్నారు. చిన్న నీటి పారుదల (మైనర్ ఇరిగేషన్) చెరువుల్లో చేప పిల్లల విడుదల, రీ సర్క్యులేటర్ ఆక్వా కల్చర్ సిస్టమ్స్, బయోఫిక్ యూనిట్లు, మోటార్ సైకిల్ విత్ ఐస్ బాక్సులు, సైకిల్ విత్ ఐస్ బాక్సులు, లైవ్ ఫిష్ వెల్డింగ్ యూనిట్లు, పెద్ద రొయ్య చేప మేత తయారీ యూనిట్లు, మత్స్యకారులకు పడవలు, వలలు పథకాలకు అర్హత కలిగిన లబ్ధిదారులను గుర్తించాలని తెలిపారు. మత్స్య రంగం యొక్క పర్యావరణపరంగా ఆరోగ్యకరమైన, ఆర్థికంగా లాభదాయకమైన, సామాజికంగా సమ్మిళితమైన అభివృద్ధిని సాధించడానికి కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పథకమన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ జెడి, ఎన్ నిర్మలా కుమారి, మత్స్య శాఖ ఏడి, షేక్ దిల్ సాద్, గ్రౌండ్ వాటర్ డిడి, జి రాధాకృష్ణ, డ్వామా పిడి ఎమ్ నాగమల్లేశ్వరరావు, ఎల్డిఎం డివి ప్రసాద్, డిఆర్‌డిఏ పిడి ఎన్ మూర్తి , తదితరు లు పాల్గొన్నారు.

# రికార్డ్ అసిస్టెంట్ సత్యనారాయణను సన్మానించిన ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్

**అల్లవరం, మే 2((తెలుగురాష్ట్రం ప్రతినిధి)**



అల్లవరం మండలం గోడి గ్రామంలో గోడి గ్రంధాలయ శాఖలో రికార్డ్ అసిస్టెంట్ గా పనిచేసి పదవీ విరమణ పొందిన పడమటి సత్యనారాయణను ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యులు బొమ్మి ఇజ్రాయిల్ శుక్రవారం ఘనంగా సన్మానించారు. అల్లవరం మండలం గోడి గ్రామంలో గోడి శాఖ గ్రంథాలయంలో గతి 20 సంవత్సరాలుగా విశేష సేవలు అందించి గ్రంథాలయ అభివృద్ధికి దోహదపడి ఏప్రిల్ 30న పదవీ విరమణ పొందిన పడమటి సత్యనారాయణ, విజయలక్ష్మి దంపతులను దుస్సాలువాతో, చిరుజ్ఞాపికతో సన్మానించారు. ఈ సందర్భంగా ఇజ్రాయిల్ మాట్లాడుతూ గ్రంథాలయ అభివృద్ధికి సత్యనారాయణ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రుద్రరాజు సూర్యనారాయణరాజు ( సూరిబాబు), గజపతి వర్మ (చిన్న వర్మ) ఉద్యోగస్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మూగజీవాలను ఆదరించండి

## -పంతం ట్రస్టు ఆధ్వర్యంలో నీటి కుండీలు పంపిణీ



**రాజమహేంద్రవరం, మే 01 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)** పంతం సత్యనారాయణ చారిటబుల ట్రస్టు ఆధ్వర్యంలో నామన వాసు, లలితానగర్ ఫ్రెండ్స్ సర్కిల్ సహకారంతో నామన ధనరాజు జ్ఞాపకార్థం ప్రతీ ఏటా వేసవిలో మూగ జీవాల దాహార్తిని తీర్చేందుకు వీలుగా స్థానికులకు నీటి కుండీలు పంపిణీ చేస్తున్నారు. అదే తరహాలో ఈవేసవిలో కూడా మూగ జీవాల దాహార్తిని తీర్చేందుకు శుక్రవారం ట్రస్టు ఆధ్వర్యంలో స్థానిక లలితానగర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ట్రస్టు చైర్మన్ పంతం కొండలరావు నీటి కుండీలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కొండలరావు మాట్లాడుతూ వేసవి తాపానికి మనషులే అల్లాడిపోతుంటారని, నోరులేని మూగజీవాలను ఎవరు పట్టించుకుంటారన్నారు. ఈనేపథ్యంలో వేసవిలో మూగజీవాల కష్టాలను గుర్తించి 2102లోనే నీటి కుండీల పంపిణీకి శ్రీకారం చుట్టామన్నారు. తొలి విడతలో 300 కుండీలను పంపిణీ చేశామన్నారు. నాటి నుంచి ప్రతీ ఏటా నీటి కుండీల పంపిణీని నిర్వహిస్తున్నామన్నారు. అయితే ట్రస్టు పంపిణీ చేసిన నీటి కుండీలను కొంతమంది స్థానికులు సక్రమంగా వినియోగించడం లేదన్న విషయాన్ని గుర్తించామన్నారు. ప్రతీ ఒక్కరూ మూగజీవాల పట్ల మానవత్వం కనపరిచి, బాధ్యతగా నీటి కుండీల్లో నీళ్లు పోసి, వాటికి అందుబాటులో ఉంచాలన్నారు. కుండీలను ట్రస్టు లక్ష్యం మేరకు సద్వినియోగం చేయాలని కోరారు. సామాజిక బాధ్యత, మానవత్వంతో నీటి కుండీలను ఏర్పాటు చేయాలనునే వారు తమ ట్రస్టును సంప్రదిస్తే ఉచితంగా నీటి కుండీలను అందజేస్తామని తెలిపారు. మానవులతో పాటు, మూగజీవాలు, చెట్లు, కూడా ప్రకృతిలో భాగమన్నారు. సకల జీవరాశులు సరైన నిష్పత్తిలో ఉంటేనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందన్న విషయాన్ని గుర్తెరగాలన్నారు. అందుకే మొక్కలు నాటే కార్యక్రమంలో కూడా పంతం సత్యనారాయణ చారిటబుల్ ట్రస్టు క్రియాశీలకంగా వ్యవహరిస్తోందని చెప్పారు. అయితే ఇటీవల వీధి కుక్కలు పెరిగిపోతున్నాయని, అవి కరుస్తున్నాయన్న ఉద్దేశంతో వాటి పట్ల స్థానికులు కనికరం లేకుండా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీధి కుక్కలను చంపకుండా వాటి పట్ల మానత్వంతో వ్యవహరించాలని కోరారు. వీధి కుక్కలను నియంత్రించేందుకు నగరపాలక సంస్థ వాటికి నియంత్రణ ఆపరేషన్లు చేయిస్తోందని, ఇందుకు స్థానికులు కూడా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. వీధి కుక్కలను చేరదీసి, ఆహారం అందిస్తే అవి హాని చేయవని స్పష్టం చేశారు. తమ ట్రస్టు సామాజిక సేవా కార్యక్రమాలకు వెన్నుదన్నుగా నిలుస్తున్న ఆదిత్య ఎన్ఎస్ఎస్ వలంటీర్లకు, ప్రోగ్రాం ఆఫీసర్లు జివిఎస్ నాగేశ్వరరావు, రమాదేవిలకు కృతజ్ఞతలు తెలియజేశారు. లలితానగర్ ఫ్రెండ్స్ సర్కిల్ అధ్యక్షుడు నామన వాసు మాట్లాడుతూ పంతం సత్యనారాయణ చారిటబుల్ ట్రస్టు మానవత్వంతో చేపట్టిన నీటి కుండీల పంపిణీ కార్యక్రమానికి స్థానికులు సహకరించి, ట్రస్టు లక్ష్యాన్ని నెరవేర్చాలని కోరారు. ట్రస్టు కార్యక్రమాల్లో భాగస్వామి అయిన రాజమండ్రి జైన్ సేవాసమితి ప్రతినిధి రాజ్ కతారియా మాట్లాడుతూ మూగజీవాలకు నీరందించే నీటి కుండీలను పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. కుండీలను సద్వినియోగం చేయాలన్నారు. నీటి కుండీల ఉచిత పంపిణీ సందర్భంగా ఆదిత్య ఎన్ఎస్ఎస్ వలంటీర్లు మూగజీవాలను ప్రేమించండి...మానవత్వాన్ని కాపాడండి అంటూ చేసిన నినాదాలు ఆకట్టుకున్నాయి. అనంతరం స్థానికులు, ఆదిత్య ఎన్ఎస్ఎస్ వలంటీర్లు వేసవిలో మూగజీవాల దాహార్తిని తీర్చడంపై లలితానగర్ వాసులకు అవగాహన కల్పించేందుకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నందూరి సుబ్బారావు, తాళం శ్రీను, వారాది ఆంజనేయులు, మాజీ కార్పొరేటర్ ఇసుకపల్లి శ్రీనివాస్, టిడిపి నాయకుడు పెనుగొండ రామకృష్ణ, బిక్కిన రవి, పంతం శ్రీను, పడాల వెంకట్, ఐసిడిఎస్ శ్రీను, అజంతా కిరణ్, జంతు ప్రేమికురాలు చిల్లంగి లక్ష్మి, తాతాజీ, నాగార్జున, రెడ్డి, కొమ్మోజు రాధాకృష్ణ, రాంబాబు, 38 ,37, డివిజన్లకు చెందిన మహిళా నాయకులు, 39వ డివిజన్ కు చెందిన ట్రస్టు సభ్యులు, లలితానగర్ ఫ్రెండ్స్ సర్కిల్ సభ్యులు, కేబుల్ ఆపరేటర్లు, జంతు ప్రేమికులు పాల్గొన్నారు

ఉభయ గోదావరి
https://epaper.teluguraastram.com
తెలుగురాష్ట్రం దినపత్రిక

# మహిళల ఆర్థిక ఎదుగుదలే కూటమి లక్ష్యం

**-మహిళల ఆర్థికస్వావలంబనకు సీఎం చంద్రబాబు కృషి**

**-రాజమండ్రి సిటీలో 3 వేల మందికి కుట్టు శిక్షణ ఎమ్మెల్యే శ్రీనివాస్**



**రాజమహేంద్రవరం, మే 01 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

మహిళల ఆర్థిక ఎదుగుదల ఏర్పాటు కూటమి ప్రభుత్వం లక్ష్యమని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) చెప్పారు. మార్కండేయస్వామి గుడి పక్కన ఉన్న దర్భావారి సత్రం, తాడితోట అంబేద్కర్ నగర్, తుమ్మలోవ, 47వ డివిజన్, నారాయణపురం ప్రాంతాల్లో నిర్వహిస్తున్న మహిళల కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు ఆర్థిక స్వావలంబన, సాధికారితకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తున్నదని దీనిలో భాగంగా కూటమి ప్రభుత్వం మహిళా సంక్షేమాన్ని దష్టిలో ఉంచుకుని నియోజకవర్గానికి 10 టైలరింగ్ కుట్టు మిషన్ సెంటర్లను మంజూరు చేసిందని ఆయన వివరించారు. మహిళలు టైలరింగ్ లో శిక్షణ పొంది స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని ఆయన కోరారు. పేదింటి మహిళల స్వయం ఉపాధి కోసం ఉచిత కుట్టు మిషన్ల పంపిణీతో పాటుగా టైలరింగ్‌లో కూడా ప్రభుత్వమే ఉచితంగా శిక్షణ ఇస్తోందని తద్వారా వారు మగవారితో సమానంగా తమ కుటుంబాలను పోషించుకునే ఆర్థిక శక్తిగా ఎదుగుతారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు పేర్కొన్నారు. మహిళా దినోత్సవం రోజున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకాశం జిల్లా మార్కాపురంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారని, ఈ పథకం ద్వారా మహిళలకు ఉచితంగా శిక్షణ ఇస్తూ కుట్టు మిషన్లు పంపిణీ చేస్తారని వివరించారు ఈ శిక్షణ కార్యక్రమం 90 రోజుల పాటు కొనసాగుతుందని, రోజుకు నాలుగు గంటల పాటు టైలరింగ్ శిక్షణ అందించనున్నారని, శిక్షణ పూర్తి చేసిన మహిళలకు సుమారు రూ. 24,000 విలువ చేసే కుట్టు మిషను ఉచితంగా ఇవ్వనున్నారని చెప్పారు. ఈ పథకం ద్వారా మహిళలు స్వయం ఉపాధిని పొందడమే కాకుండా, వ్యాపార రంగంలోకి అడుగుపెట్టి ఆర్థికంగా స్థిరపడవచ్చని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు సూచించారు. 2014 - 2019 మధ్య కూడా టీడీపీ ప్రభుత్వం ఈ పథకం అమలు చేసిందని తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఈ పథకాన్ని మూలన పడేసిందని ఆయన విమర్శించారు. రాజమండ్రి సిటీ నియోజకవర్గంలో 23, 24 వార్డులకు చెందిన శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు 90 కుట్టు మిషన్లు వస్తే వాటిపై చంద్రబాబు నాయుడు బొమ్మ ఉందని ఇవ్వకుండా పక్కన పెట్టారని, పోనీ జగన్ బొమ్మ వేసుకుని పంపిణీ చేయాలని తాము కోరినా స్థానిక వైసీపీ నేత పట్టించుకోకుండా వాటిని తుప్పు పట్టేలా చేశాడని ఆయన మండిపడ్డారు. మహిళల ఆర్థిక స్వావలంబన పట్ల వైసీపీ నాయకుల చిత్తశుద్ధి అలా ఉంటుందని ఎమ్మెల్యే విమర్శించారు. దేవుడి దయతో మళ్ళీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి చంద్రబాబు సీఎం అవడంతో మళ్ళీ మహిళలకు కుట్టు శిక్షణ కార్యక్రమం ప్రారంభించారని అన్నారు. దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆయా కార్యక్రమాల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర నిర్ణయం చారిత్రాత్మకం

**-పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు**




**జంగారెడ్డిగూడెం, మే 2(తెలుగురాష్ట్రం ప్రతినిధి):**

కేంద్ర నిర్ణయాలు చారిత్రాత్మకమని కేంద్ర ప్రభుత్వానికి జంగారెడ్డిగూడెం పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు ధన్యవాదములు తెలిపారు.దశాబ్దాలుగా బలహీన వర్గాలు కోరుకుంటున్న నేడు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలియజేస్తూ సమగ్ర జనాభా సర్వేలు కుల గడన చేరుస్తూ నిర్ణయం తీసుకున్న కేంద్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని దేశంలో ఎవరి వాటా ఎంత అనే తేల్చాలి అని గత దశాబ్ద కాలంగా అనేక సమావేశాలు ఏర్పాటు చేసి అనేక సందర్భాల్లో కులగణ కోసం ఉద్యమించిన సందర్భంలో అనగన కోసం ఉద్యమించిన సందర్భంలో నేడు గౌరవం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం నేను తీసుకోవడం చారిత్రాత్మకమైన నిర్ణయం అని టిడిపి బీసీ సీనియర్ నాయకులు రాజన్న సత్యనారాయణ తెలియజేశారు.ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వానికి అదే విధంగా ఎన్డీఏ కూటమిలో కీలక నేతగా ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్కు హోదా పూర్వకమైన కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని వీలైనంత త్వరగా చేపట్టి జనాభా తమాషా ప్రకారం బలహీన వర్గాలకు న్యాయం చేసి అడుగులు వేయాలని ఈ సందర్భంగా రాష్ట్ర టిడిపి బీసీ సాధికారిక డైరెక్టర్ చేను ప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోని పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి తూటుకుంట రాము, సొసైటీ అధ్యక్షులు మాణికల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## కిశోరి వికాసంతో కౌమార బాలికల సాధికారత వైపు పయనం.





**అల్లవరం, మే2((తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ వారి ద్వారా వివిధ శాఖల సమన్వయంతో కిశోరి వికాసం -2 కార్యక్రమం మండలంలోని గోడి, గోడిలంక, గోడితిప్ప, అల్లవరం గ్రామాలలో శుక్రవారం జరిగింది. పంచాయతీ, అంగన్వాడీ కేంద్రాలలో జరిగిన కిశోరి వికాసం కార్యక్రమానికి ముఖ్యతిదులుగా వైస్ ఎంపీపీ వడ్డి గంగ, సర్పంచ్ చిట్నీడి శ్రీదేవి శ్రీనివాస్, ఎంపిటిసి కాంద్రేగుల వాణి అచ్యుతం, అంగన్వాడీ సూపర్వైజర్ ఎస్.కె ఉన్నిషా పాల్గొన్నారు.కౌమార బాలికల సాధికారత వైపు పయనం...గ్రామ స్థాయి వేసవి శిబిరాలు మే 2 నుండి జూన్ 10 తేది వరకు నిర్వహిస్తున్నారు. ఈ శిక్షణ శిభిరాలను సద్వినియోగం చేసుకోవాలని ముఖ్యతిధులు కోరారు. పిల్లల సంరక్షణ, మానవ అక్రమ రవాణా, పొక్సో, బాల్య వివాహాల నిషేధ చట్టం ఆత్మ రక్షణ వాటిపై అవగాహనా కల్పించారు. ఈ వేసవి శిబిరము ద్వారా నేర్చుకున్న అంశాలు మీ భావి జీవితంలో ప్రతి అడుగులోను నెమరువేసుకుంటూ ఆత్మ స్థైర్యమూతో ముందుడుగు వేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాలలో శెట్టిబత్తుల తులసిరావు, విజయ, కొనుకు అమ్మాజీ, రత్నకుమారి, కనక లక్ష్మి, మాధురి, మంగాదేవి, కాంద్రేగుల విజయ కుమారి, సవరపు జ్యోతి, అంగన్వాడి కార్యకర్తలు ఆకుమర్తి రామలక్ష్మి,చెవల విజయలక్ష్మి, ఎమ్. దేవి గనికమ్మ, పరమేశ్వరి, శమంతకమణి, కె. సత్యనారాయణమ్మ, ఆశాలు రాఘవమ్మా, మంగాదేవి, పలు శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వియత్నాంలో ఉత్సవపూర్వకంగా బుద్ధ భగవానుని అవశేషాల ప్రతిష్ట

**-కేంద్రమంత్రి కిరణ్ రిజిజు, ఏపీ మంత్రి కందుల దుర్గేష్ నేతృత్వంలో ఘనంగా వేడుక**



**అమరావతి, మే 2(తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

భారతదేశం, వియత్నాం దేశాల మధ్య అధ్యాత్మిక సామరస్యాన్ని, బలమైన సాంస్కృతిక సంబంధాన్ని పెంపొందించేలా వియత్నాం బౌద్ధ విశ్వవిద్యాలయంలో ఉత్సవపూర్వకంగా బుద్ధ భగవానుని అవశేషాల ప్రతిష్ట కార్యక్రమం జరిగింది. గురువారం రాత్రి న్యూఢిల్లీలోని ఇండియన్ ఎయిర్ ఫోర్స్ స్టేషన్ వద్ద దేశంలోని వివిధ ప్రాంతాల్లో భద్రపరిచిన బుద్ధుడి పవిత్ర అస్థికలు, అవశేషాల పేటికకు నమస్కరించి పటిష్ట భద్రత నడుమ భారత వైమానిక దళానికి చెందిన ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ప్రత్యేక హెర్క్యులస్ ఎయిర్ క్రాఫ్ట్ లో వియత్నం ప్రయాణం ప్రారంభించారు. అనంతరం భారతదేశం నుండి తీసుకువచ్చిన పవిత్ర బుద్ధ భగవానుని అవశేషాలను శుక్రవారం ఉదయం వియత్నాం బౌద్ధ విశ్వవిద్యాలయంలోని బుద్ధ హాలులో అంగరంగ వైభవంగా ప్రతిష్టించారు. కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాలు, మైనారిటీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజుతో కలిసి బుద్ధుని పవిత్ర అవశేషాలను వియత్నాం తీసుకువచ్చే పవిత్ర ప్రయాణం అధ్యాత్మిక ఆనందాన్నిచ్చిందని, ఆ గౌరవం పొందినందుకు గర్వంగా ఉందని ఏపీ పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. మే 1 నుంచి 6వ తేదీ వరకు వియత్నాంలో జరుగుతున్న బుద్ధ భగవానుని అవశేషాల ప్రదర్శన కార్యక్రమం భారతీయ నాగరికత, శాంతియుత, సహన వారసత్వానికి శాశ్వత సాక్ష్యంగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. బౌద్ధ మత అనుచరులు ఎంతో పవిత్రంగా భావించే బుద్ధ భగవానుడి అవశేషాలను బౌద్ధమత అనుచరుల సందర్శనార్థం వియత్నాంలోని హెరీచిమిన్హ్ నగరంలో జరగబోయే బౌద్ధ ధార్మిక కార్యక్రమంలో ప్రదర్శించనున్నామన్నారు.

## జిల్లాపరిషత్ యాజమాన్యం లో వివిధ కేడర్లకు పదోన్నతులు

**-పదోన్నతి ఉత్తర్వులు అందజేసిన జెడ్పీ ఛైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ.**



**ఏలూరు,మే,2,(తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో పరిధిలో అర్హత కలిగిన ఉద్యోగులకు పదోన్నతులు కల్పిస్తూ జారీ చేసిన ఉత్తర్వులను శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ లో జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ అందజేశారు. ముగ్గురు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లుకు యంపిడివోలుగా, సీనియర్ అసిస్టెంట్లుకు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లుగా ప్రమోషన్ కల్పించారు. ఇప్పటి వరకు జడ్పీ ఛైర్పర్సన్ గా బాధ్యతలు తీసుకొన్నప్పటి నుండీ నేటి వరకు 24 మంది అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లుగా పదోన్నతి పొందారు.ఈ సందర్భంగా జడ్‌పి ఛైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ పదోన్నతి పొందిన అభ్యర్థులను హృదయపూర్వకంగా అభినందించి, ప్రజలకు అత్యంత నిబద్ధతతో, ధర్మబద్ధతతో సేవలు అందించాలని సూచించారు. ప్రతి ఉద్యోగి తన బాధ్యతను గౌరవంగా చేపట్టడం ద్వారా ప్రజా సంక్షేమాన్ని పెంపొందించగలిగే అవకాశం ఉంటుందని ఆమె పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి తీసుకుంటున్న చర్యల్లో వారు తమ విశేషమైన పాత్రను పోషించాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రమోషన్ పొందిన అధికారులు తమ కృతజ్ఞతలు వ్యక్తం చేస్తూ, ప్రజలకు ఉత్తమ సేవలను అందించేందుకు అన్ని విధాలుగా శ్రద్ధ వహిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ అధికారులు , పదోన్నతులు పొందిన ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజధాని పునః ప్రారంభం వేడుక.


**-సభకు వెళ్ళే వాహనాలకు జెండా ఊపి ప్రారంభించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్.**



**మే,2, ఏలూరు (తెలుగురాష్ట్రం ప్రతినిధి):**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి పునః ప్రారంభ వేడుకకు నూజివీడు నియోజకవర్గం నుండి 10 వేల మంది భారీ జనసందోహంతో సభ స్థలికి బయలుదేరిన బస్సులు, కార్లు, ద్విచక్ర వాహనాల ర్యాలీ.మంత్రి కొలుసు పార్థసారధితో కలిసి జండాను ఊపి ప్రారంభించిన ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్..హనుమాన్ జంక్షన్ అభయాంజనేయ స్వామి ఆలయం నుండి సభా వేదికకు ర్యాలీగా తరలివెళ్లిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్, మంత్రి కొలుసు పార్థసారధి..

## పత్తి పొలాల్లో పెద్దపులి



**ఒంగోలు మే 2 ((తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

పెద్దపులి సంచారంతో నల్లమల సమీపంలోని పల్లె వాసులకు కంటి మీద కునుకు లేకుండా పోతోంది ఇటీవల అర్ధవీడు మండలం మిట్టమీదిపల్లిలో రహదారిపై కనిపించింది. రాత్రి వేళ ఆర్టీసీ బస్సుకు అడ్డుగా వచ్చింది. కొద్దిసేపటికి అక్కడి నుంచి వెళ్లిపోయింది. తాజాగా కొత్తూరు సమీపంలోని పత్తి పొలాల్లో పులి పాదముద్రలను గ్రామస్థులు గురువారం గుర్తించారు.అయ్యవారిపల్లి, వీరభద్రాపురం, చింతమల్లెలపాడు, కొత్తూరు గ్రామాల రైతులు పొలాల కాపలా, పంటకు నీళ్లు కట్టేందుకు రాత్రి వేళ వెళ్తుంటారు. వీరిని ఇప్పుడు పులి భయం వెంటాడుతోంది. ఈ విషయమై ఆటవీ శాఖ నాగులవరం పరిధి డీఆర్వో ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. స్థానికులు సమాచారం ఇచ్చారని చెప్పారు. ఆ గ్రామాల్లో పులి సంచారం ఉందని రైతులు, జీవాల కాపరులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## "యు విన్ వాక్సినేషన్" పై వైద్య సిబ్బందికి శిక్షణా కార్యక్రమం

**- శిక్షణలో పాల్గొన్న జిల్లా వ్యాక్సినేషన్ మేనేజర్ సునీల్...**



**రాయవరం: మే 2, (తెలుగురాష్ట్రం ప్రతినిధి):**

మండలం పరిధిలోని రాయవరం మాచవరం గ్రామాలలో గల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో విధులు నిర్వహిస్తున్నటువంటి ఏఎన్ఎం లకు, యు విన్ వాక్సినేషన్ పై జిల్లా వ్యాక్సినేషన్ మేనేజర్ సునీల్ శిక్షణా కార్యక్రమం మాచవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి మణికంఠ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బందితో మాట్లాడుతూ మీజిల్ వ్యాక్సినేషన్, డిప్యూటీ వ్యాక్సినేషన్, టి టి వాక్సినేషన్ పై డ్యూలిస్ట్ ఏ విధంగా క్లియర్ చేయాలి, కొత్త వ్యాక్సినేషన్ వెబ్సైట్ ఎలా క్రియేట్ చేయాలో తదితర అంశాలపై ఏఎన్ఎం లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మాచవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మణికంఠ, వైద్య సిబ్బంది ఎం పి హెచ్ ఈ ఓ తులసీదాస్, సూపర్వైజర్ గోపాలకృష్ణ, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

# వైభవ్‌ను అలా ఔట్ చేస్తారు..

# గావస్కర్ చెప్పినట్లే జరిగింది..!

**ఇటీవల గుజరాత్ టైటాన్స్‌తో మ్యాచ్‌లో సిక్సుల మోత మోగించి సంచలన శతకంతో ఆకట్టుకున్న 14ఏళ్ల వైభవ్ సూర్యవంశీపై యావత్ క్రికెట్ లోకం ప్రశంసల వర్షం కురిపించింది. అయితే, టీమ్ఇండియా మాజీ కెప్టెన్ సునీల్ గావస్కర్ మాత్రం ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అతడిని ఇప్పుడే ఆకాశానికి ఎత్తొద్దని, వైభవ్ ఇంకా నేర్చుకోవాలన్నాడు. లేదంటే తొందరగా ఔటయ్యే ప్రమాదం ఉందని చెప్పాడు. అన్నట్లుగానే గురువారం నాటి మ్యాచ్‌లో వైభవ్ ఆడిన రెండో బంతికే ఔట్ అయ్యాడు.**




గురువారం ముంబయి, రాజస్థాన్‌ల మధ్య మ్యాచ్ జరుగుతుండగా గావస్కర్ మీడియాతో మాట్లాడుతూ వైభవ్ ఆట తీరు గురించి ప్రస్తావించాడు. "అతడు వేలానికి వచ్చేనాటికే.. యూత్ టెస్టులో ఆస్ట్రేలియాపై సెంచరీ సాధించారు. 13 ఏళ్ల వయసులోనే ఓ అంతర్జాతీయ జట్టుపై సెంచరీ కొట్టడం అంటే మామూలు విషయం కాదు. అయితే, అతడి టాలెంట్ ఇంకా పూర్తిగా బయటకు రాలేదు. ఇంకా తన గేమ్‌ను డెవలప్ చేసుకోవాలి. ద్రవిడ్ నేతృత్వంలో వైభవ్ మరింత మెరుగవుతాడు" అని గావస్కర్ అన్నాడు. "అయితే, ఇప్పుడే అతడిని ప్రశంసలతో ఆకాశానికి ఎత్తొద్దు. ఎందుకంటే ఆడిన తొలి మ్యాచ్‌లో తొలి బంతికే సిక్స్ కొట్టాడు. మూడో మ్యాచ్‌లో సెంచరీ చేశాడు. అనుభవజ్ఞులైన బౌలర్లు అతడిని చూసి.. 'మొదటి బంతికే సిక్స్ కొడతాడేమో' అని అనుకుంటారు. తక్కువ లెంగ్త్‌తో బంతులేస్తారు. దీంతో వైభవ్ ఔటయ్యే ప్రమాదం ఉంది. అప్పుడు అతడు ఆందోళనకు గురవుతాడు. అతిగా ఆలోచిస్తాడు" అని మాజీ కెప్టెన్ అభిప్రాయపడ్డాడు.

గావస్కర్ కామెంట్ చేసినట్లుగానే ముంబయితో జరిగిన మ్యాచ్‌లో వైభవ్ విఫలమయ్యాడు. ఈ మ్యాచ్‌లో ఓపెనర్‌గా దిగిన అతడు తాను ఎదుర్కొన్న రెండో బంతికే డకౌట్ అయ్యాడు. దీపక్ చాహర్ వేసిన ఫుల్ డెలివరీని వైభవ్ షాట్ కొట్టేందుకు ప్రయత్నించి మిడ్‌ఆన్‌లో ఉన్న ఫీల్డర్‌కు దొరికిపోయాడు. దీంతో పరుగుల ఖాతా తెరవకుండానే పెవిలియన్‌కు చేరాడు.

### రోహిత్ తీరుకు నెటిజన్ల ఫిదా

వైభవ్ ఔట్ అయి వెళ్తుండగా ముంబయి ఆటగాడు రోహిత్ శర్మ ఈ కుర్రాడి వద్దకు వచ్చాడు. ఏమీ కాదంటూ భుజం తట్టి ప్రోత్సహించాడు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. 'అతడు ఇంకా నేర్చుకుంటాడు' అని రోహిత్ ప్రోత్సహించినట్లు రవిశాస్త్రి తన కామెంట్రీలో తెలిపాడు. దీంతో హిట్‌మ్యాన్ తీరును అభిమానులు కొనియాడుతున్నారు.

# సంజు శాంసన్ విషయంలో వ్యాఖ్యలు..

# శ్రీశాంత్‌పై చర్యలు

టీమ్ ఇండియా మాజీ క్రికెటర్ శ్రీశాంత్‌పై కేరళ క్రికెట్ అసోసియేషన్ చర్యలు తీసుకుంది. అతడిపై మూడేళ్లపాటు సస్పెన్షన్ విధించింది. కేరళ క్రికెట్ లీగ్‌లోని కొల్లం ఏరీస్ ఫ్రాంఛైజీకి శ్రీశాంత్ సహ యజమాని. విజయ్ హజారే ట్రోఫీలో కేరళ జట్టు నుంచి సంజు శాంసన్‌ను తప్పించారని కేసీఏపై శ్రీశాంత్ ఆరోపణలు చేశాడు. ఏప్రిల్ 30న సమావేశమైన కేసీఏ ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు ఓ ప్రకటనలో తెలిపింది.

ఓ మలయాళ టీవీ ఛానెల్‌లో జరిగిన చర్చ సందర్భంగా సంజు శాంసన్ ఛాంపియన్స్ ట్రోఫీకి ఎంపిక కాకపోవడానికి ఓ రకంగా కేసీఏ కారణమని శ్రీశాంత్ ఆరోపించాడు. విజయ్ హజారే ట్రోఫీలో పాల్గొన్న కేరళ జట్టులో సంజుకు చోటు కల్పించకపోవడంతోనే ఇలా జరిగిందని అతడు విశ్లేషించాడు. అయితే టీవీ చర్చలో సంజుకు, శ్రీశాంత్ మద్దతుగా నిలిచినందుకు నోటీసు ఇవ్వలేదని, కేసీఏ గౌరవ, ప్రతిష్ఠలకు భంగం కలిగించేలా మాట్లాడినందుకే ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని కేరళ క్రికెట్ అసోసియేషన్ వివరించింది. అలాగే.. సంజు ఎంపికకు సంబంధించి నిరాధారమైన ఆరోపణలు చేసినందుకు అతడి తండ్రి శాంసన్ విశ్వనాథ్‌తో సహా మరో ఇద్దరిపై నష్టపరిహారం దావా వేయాలని సమావేశంలో కేరళ క్రికెట్ అసోసియేషన్ సభ్యులు నిర్ణయించారని సమాచారం.

గతంలోనూ శ్రీశాంత్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలకు సంబంధించి... కొల్లం ఏరీస్, అలప్పుళ టీమ్ లీడ్, అలప్పుళ రిప్పల్స్ ఫ్రాంఛైజీలకు షో-కాజ్ నోటీసులు జారీ అయ్యాయి. అయితే.. వాటికి ఫ్రాంఛైజీలు ఇచ్చిన సమాధానాలు సంతృప్తికరంగా ఉన్నందున, వాటి మీద ఏ విధమైన చర్యలు ఉండవని కేసీఏ తెలిపింది. కానీ జట్టు నిర్వహణకు సభ్యులను




# నా మీద అతడి ప్రభావం చాలా ఉంది: విరాట్ కోహ్లీ

**ఐపీఎల్ ప్రారంభం నుంచి ఇప్పటివరకు 18 ఏళ్లుగా విరాట్ కోహ్లీ ప్రయాణం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతోనే కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో ఆర్సీబీ నిర్వహించిన పాడ్‌కాస్ట్‌లో కోహ్లీ తన మనసులోని మాటలను పంచుకున్నాడు. దీనికి సంబంధించిన ట్రైలర్‌ను ఆర్సీబీ తన అధికారిక ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది. ఈ వీడియోలో కోహ్లీ తనను ప్రభావితం చేసిన ఓ మాజీ క్రికెటర్ గురించి వివరించాడు.**




'నేను ఇప్పటివరకు కలిసి ఆడిన ప్లేయర్లలో అందరికన్నా నా మీద మార్క్ బౌచర్ ప్రభావం ఎక్కువగా ఉంది. నేను అడగకుండానే అతడు నాకు ఎన్నో విలువైన సలహాలు, సూచనలు చేస్తుండేవాడు. నా బ్యాటింగ్‌లో లోపాలను గుర్తించి, సరిదిద్దుకునేందుకు సాయం చేస్తుండేవాడు. నేను భవిష్యత్తులో అద్భుతంగా రాణిస్తానని ముందే ఊహించాడు. తను వ్యాఖ్యాతగా మారేనాటికి నేను కచ్చితంగా టీమ్ఇండియా తరఫున ఆడతానని చెప్పేవాడు. ఇలా నిత్యం అతడు నన్ను ప్రోత్సహిస్తూ ఉండేవాడు. అతడు నాతో జరిపే సంభాషణలు నాలో ఎప్పుడూ ఎంతో ప్రేరణను కలిగిస్తుండేవి' అని విరాట్ కోహ్లీ గత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నాడు. దక్షిణాఫ్రికా మాజీ వికెట్ కీపర్, బ్యాటరైన మార్క్ బౌచర్ 2008 నుంచి 2010 వరకు ఐపీఎల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు ప్రాతినిధ్యం వహించాడు. 27 ఐపీఎల్ మ్యాచ్‌లు ఆడిన మార్క్ బౌచర్ 29.85 యావరేజ్‌తో 388 పరుగులు చేశాడు. ఇందులో ఓ అర్ధశతకం కూడా ఉంది. ఇక విరాట్ విషయానికొస్తే ఆర్సీబీతో తనకున్న సుదీర్ఘ అనుబంధం గురించి తెలిసిందే. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరఫున అత్యధిక పరుగుల వీరుడు కూడా విరాట్ కోహ్లీనే. ఐపీఎల్ 2025 సీజన్‌లోనూ అద్భుతమైన ఫామ్ కనబరుస్తున్నాడు. ప్రస్తుతం అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ల జాబితాలో మూడోస్థానంలో కొనసాగుతున్నాడు. ఇప్పటివరకు విరాట్ ఆడిన 10 ఇన్నింగ్స్‌ల్లో 63.28 యావరేజ్, దాదాపు 139 స్ట్రైక్ రేట్‌తో 443 పరుగులు చేశాడు. ఇందులో ఆరు అర్ధ శతకాలున్నాయి. ఇక రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు ఏడు విజయాలు, మూడు పరాజయాలతో (14 పాయింట్లు) పాయింట్ల పట్టికలో రెండో స్థానంలో ఉంది.

# ఇదంతా మా స్వయంకృతాపరాధమే: రియాన్ పరాగ్




**రాజస్థాన్ రాయల్స్ ఈ ఐపీఎల్ సీజన్‌లో ఎనిమిదో పరాజయాన్ని చవిచూసింది. తాము ఆడిన 11 మ్యాచుల్లో కేవలం మూడింట్లో మాత్రమే విజయం సాధించింది. గురువారం ముంబయి ఇండియన్స్‌తో జరిగిన ఏకపక్ష మ్యాచ్‌లో 100 పరుగుల తేడాతో ఓడిపోయింది. మొదట బ్యాటింగ్ చేసిన ముంబయి జట్టు 2 వికెట్ల నష్టానికి 217 రన్స్ చేసింది. 218 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన రాజస్థాన్ రాయల్స్ 16.1 ఓవర్లలో 117 పరుగులకే ఆలౌటైంది. టాప్ ఆర్డర్, మిడిలార్డర్ విఫలమైంది. జోఫ్రాఆర్చర్ 30 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. గత మ్యాచ్‌లో సెంచరీతో చెలరేగిన ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ ఈసారి డకౌట్‌గా వెనుదిరిగాడు. మరో ఓపెనర్ జైస్వాల్ కూడా 13 పరుగులతో సరిపెట్టుకున్నాడు.**

'200కు పైన పరుగులు ఛేజ్ చేయడం కాస్త కష్టమే. చాలావరకు మాకు శుభారంభాలే దక్కుతున్నాయి. కానీ మా స్వయంకృతాపరాధాలతో మేం వెనకబడుతున్నాం. ఇక మిడిలార్డర్ విషయానికొచ్చేసరికి నేను, ధ్రువ్ జురేల్ కొన్ని తప్పులు చేశాం. మేం వాటిమీద దృష్టి పెట్టాలనుకుంటున్నాం. మా లోపాలను సరిదిద్దుకోవాలనుకుంటున్నాం' అని రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ రియాన్ పరాగ్ అన్నాడు.

ఇదిలాఉండగా ముంబయి ఇండియన్స్ వరుసగా ఆరు విజయాలతో దూసుకుపోతోంది. 14 పాయింట్లతో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరును వెనక్కి నెట్టి, మెరుగైన రన్‌రేట్ సాయంతో పాయింట్ల పట్టికలో మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది.

# విఘ్నేశ్ స్థానంలో రఘు

**పంజాబ్ లెగ్ స్పిన్నర్ రఘు శర్మను ముంబయి ఇండియన్స్ తమ జట్టులోకి తీసుకుంది. కేరళ ఎడమచేతి వాటం స్పిన్నర్ విఘ్నేశ్ పుతూర్ గాయపడటంతో అతని స్థానంలో రఘును ఎంపిక చేసుకుంది.**




పంజాబ్ లెగ్ స్పిన్నర్ రఘు శర్మను ముంబయి ఇండియన్స్ తమ జట్టులోకి తీసుకుంది. కేరళ ఎడమచేతి వాటం స్పిన్నర్ విఘ్నేశ్ పుతూర్ గాయపడటంతో అతని స్థానంలో రఘును ఎంపిక చేసుకుంది. మిగతా సీజన్‌లో రఘు సేవలు ముంబయికి అందుబాటులో ఉండనున్నాయి. 32 ఏళ్ల రఘు ఇప్పటికే ముంబయి బౌలింగ్ బృందంలో సహాయక పాత్ర పోషిస్తున్నాడు. తాజా నిర్ణయంతో అతను ప్రధాన జట్టులోకి వచ్చాడు. దేశవాళీ క్రికెట్లో పంజాబ్, పుదుచ్చేరి తరఫున రఘు బరిలో దిగాడు. 11 ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌ల్లో 19.58 సగటుతో 57 వికెట్లు తీశాడు. సందీప్ ఔట్: రాజస్థాన్ పేసర్ సందీప్ శర్మ కూడా ఐపీఎల్‌కు దూరమయ్యాడు. చేతి వేలు విరిగిన కారణంగా సందీప్ ఐపీఎల్‌లో కొనసాగే పరిస్థితి లేదని, అతడి స్థానంలో మరొకరిని తీసుకుంటామని రాజస్థాన్ రాయల్స్ ఓ ప్రకటనలో తెలిపింది.

# వ్యక్తిగత రికార్డుల కోసం నేను ఆడను: రోహిత్ శర్మ

**టీమ్ఇండియా స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ తన ఆటతీరు, ప్రాధాన్యాల గురించి స్పందించాడు. వ్యక్తిగత మైలురాళ్ల కన్నా.. తనకు జట్టు విజయాలే ముఖ్యమన్నారు. తాను వ్యక్తిగతంగా పెద్ద పెద్ద స్కోర్లు చేసినా... టీమ్ విజయం సాధించనప్పుడు ఏ ప్రయోజనం ఉండదని అభిప్రాయపడ్డాడు. 2019 వరల్డ్ కప్ ఉదంతాన్ని ఉదాహరణగా వివరించాడు. తాను మ్యాచుల్లో మంచి స్కోర్లు చేసినప్పటికీ టీమ్ ఇండియా సెమీ ఫైనల్లో న్యూజిలాండ్ చేతిలో పరాజయం పాలై... ఇంటి ముఖం పట్టిందని వివరించాడు.**

'ట్రోఫీ గెలవనప్పుడు మనం వ్యక్తిగతంగా 600, 700, 800 పరుగులు చేయడం వల్ల పెద్దగా ప్రయోజనం ఉండదు. ఈ విషయాన్ని నేను 2019 వరల్డ్ కప్ సమయంలో తెలుసుకున్నాను. టీమ్ ఫైనల్‌కు చేరనప్పుడు 500 లేదా 600 వ్యక్తిగత పరుగులతో నేనేం చేసుకోవాలి. భారీ స్కోర్లు చేయడం నా వరకు మంచిదే. కానీ టీమ్‌కు కాదు! అలా అని నేను చేసే 20, 30 పరుగులు జట్టు విజయానికి కారణమవుతాయని అనడం లేదు. టీమ్ విజయానికి నేను నా వంతు పాత్ర ఎలా పోషించాలి అన్న విషయం మీద దృష్టిపెట్టా. ముంబయి ఇండియన్స్ టోర్నమెంట్ గెలిచినప్పుడు, మా టీమ్ నుంచి ఎవరూ కూడా ఆరెంజ్‌క్యాప్ గెలవలేదు కదా' అని రోహిత్ శర్మ ఓ యూట్యూబ్ ఛానల్‌తో మాట్లాడుతూ అన్నాడు.

2019 వరల్డ్ కప్‌లో రోహిత్ శర్మ ఏకంగా అయిదు శతకాలు నమోదు చేశాడు. అలాగే ఒక అర్ధశతకం కూడా బాదాడు. మొత్తంగా 9 మ్యాచ్‌లు ఆడిన హిట్ మ్యాన్ 648 పరుగులు చేశాడు. ఓ వరల్డ్ కప్‌లో రోహిత్ శర్మ తప్ప ఇంకెవ్వరూ ఇన్ని సెంచరీలు చేయలేదు. ఇదో వరల్డ్ రికార్డ్.

